RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు
తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 332 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 22, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## టీఎస్‌పీఎస్సీ అదనపు కార్యదర్శిగా బీఎం సంతోష్

### కొత్తగా పది పోస్టుల మంజూరు




హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పది కొత్త పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. పరీక్షల కంట్రోలర్, డిప్యూటీ కంట్రోలర్, అసిస్టెంట్ కంట్రోలర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్, సీనియర్, జూనియర్ నెట్ వర్క్ అడ్మినిస్ట్రేటర్, సీనియర్, జూనియర్ ప్రోగ్రామర్ పోస్టులతో పాటు జూనియర్ సివిల్ జడ్జి కేడర్‌లోలా ఆఫీసర్ పోస్టును మంజూరు చేసింది ప్రభుత్వం. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ ప్రతిపాదనలు ప్రభుత్వం ఆమోదించింది. టీఎస్‌పీఎస్సీ అదనపు కార్యదర్శిగా బీఎం సంతోష్ నియామకం అయ్యారు. ఐఏఎస్ ఆఫీసర్ సంతోష్ టీఎస్‌పీఎస్సీ పరీక్షల కంట్రోలర్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు బీఎం సంతోష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు డైరెక్టర్ బాధ్యతల నుంచి సంతోష్‌ను

# బిజెపిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ ఎజెండా

### స్థానిక సమస్యల ఆధారాంగా పోరుబాట - కేంద్రాన్ని ఎండగట్టడమే లక్ష్యంగా విమర్శలు

హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు): రాష్ట్రంలో బిజెపి ఎదుగుదల బిఆర్ఎస్‌ను భయపెడుతోందా... అంటే ఔననే అనిపిస్తోంది. అసెంబ్లీలో 1గా ఉన్న వారి సంఖ్య 3కు చేరింది. బిఆర్ఎస్ స్వయంకృతం కూడా కొంత ఉంది. ఎంతసేపు కేంద్రాన్ని తిట్టిపోస్తున్న కెసిఆర్ సర్కార్..రాష్ట్రంలో సమస్యలను తక్కువ చేసి చూపుతు న్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షా పత్రాల లీకేజీలో అసలు దోషులను పట్టుకోలేదు. ఈ విషయంలో సర్కార్ నిర్లక్ష్యం స్పష్టం కనిపిస్తోంది. రాజకీయంగా బిజెపిని ఎదుర్కొనే క్రమంలో మంత్రులు మాట్లాడుతున్న భాష మారుతోంది. విమర్శలకు పదను పెట్టడంలో తప్పు లేదు కానీ వాడు..వీడు అంటూ సంబోధిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. బిజెపికి వ్యతిరేకంగా తీసుకున్న టర్న్ కారణంగా రాజకీయ కోణం ఉండొచ్చు. కానీ సరైన భాష వాడకుండా చేస్తున్న విమర్శలతో ముందుగా నష్టపోయేది బిఆర్ఎస్ మాత్రమే అని ఆ పార్టీ అధినేత గుర్తించడం లేదు. మంత్రి కెటిఆర్ కూడా వాడూవీడూ అంటూ సంబోధిం చడం సరికాదు. కేంద్రంపై పోరాటం చేయడానికి సమస్యలు వేరుగా ఉండాలి. సమస్యతో యుద్ధం చేయడం వల్ల లాభం ఉంటుందా లేదా అన్నది చూడాలి. నిజానికి ఇంతకాలం బిఆర్ఎస్ పార్టీ ఓ రకంగా బిజెపికి అంటకాగుతూ వచ్చింది. ప్రధాని మోడీ తీసుకున్న అనేక నిర్ణయాలకు తలూపింది. మోడీ ప్రభుత్వం తెచ్చిన సాగు చట్టాలపై కూడా టీఆర్ఎస్ మొదట తటస్థ వైఖరిని అనుసరించింది. రైతు ఆందోళనలకు మద్దతు ఇవ్వలేదు. చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేయలేదు. కాబట్టి కేంద్రంతో టీఆర్ఎస్ విధానం లోపాయకారిగా అనుకూలంగా నడిచిందన్న ఆరోపణలు వచ్చాయి. మోడీ కనుసన్నల్లో కేసీఆర్ నడుస్తున్నారనే భావన కలిగించింది. ఈ ఏడేళ్లలో ఈ భావన బలపడింది. ఐతే, హుజురాబాద్ ఉప ఎన్నికల ఓటమి తరువాత బీజేపీ పట్ల టీఆర్ఎస్ తప్పనిసరి పరిస్థితిలో తన విధానం మార్చుకోవాల్సి వచ్చింది. తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు దానిని సూచిస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ వర్గాలలో ఫ్రెండ్లీ పార్టీగా పేరున్న తెలంగాణ రాష్ట్ర సమితి బిఆర్ఎస్‌గా మారాక చివరకు ఎదురుదాడికి దిగే పరిస్థితి తెచ్చుకోవడం వెనక బిజెపి బలపడకుండా చూడాలన్న లక్ష్యం తప్ప మరోటి కాదు. తెలంగాణలో పెరుగుతున్న బీజేపీ బలానికి నిదర్శనంగా విశ్లేషకులు ఈ పరిణామాలను చూస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడం ద్వారా బిజెపి




పుంజుకుంది. నిజామాబాద్‌లో బీజేపీ అభ్యర్థి చేతిలో కేసీఆర్ కూతురు కవిత ఓటమి పాలైంది. దాంతో టీఆర్ఎస్ అప్రమత్తమైంది. ఆ తర్వాత దుబ్బాక ఉప ఎన్నిక, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ ప్రదర్శన టీఆర్ఎస్‌లో గుబులు రేపింది. హుజూరాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ ఓటమి కేసీఆర్‌కు పెద్ద షాక్ అని చెప్పాలి. తెలంగాణలో బీజేపీ ఎదుగుదల కేసీఆర్ ఆందోళనకు కారణం కావచ్చు. ఎన్‌డీఏ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అంశాల ప్రాతిపదికన పోరాడేందుకు బిఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపింది. బీజేపీ పట్ల తొలినాళ్లలో టిఆర్ఎస్ తటస్థ వైఖరిని అనుసరించింది. చాలా సందర్భాలలో కేంద్ర ప్రభుత్వ విధానాలను సమర్థించింది. బిల్లులకు మద్దతిచ్చింది. లేదంటే వ్యూహాత్మక మౌనాన్ని ఆశ్రయించిందే తప్ప ఏనాడూ వ్యతిరేకత ప్రదర్శించలేదు. మోడీ సర్కార్‌ని విమర్శించటం పెద్దగా చేయలేదు. ఎన్నికల వేళ మాత్రమే పరస్పర విమర్శలకు పదను పెట్టాయి. ఎన్నికల తరువాత మళ్లీ షరా మామూలే అన్నట్లుగా ఇంతకాలం చెట్టపట్టాలు వేసుకుని తిరిగారు. ఇకపోతే మారిన రాజకీయాల నేపథ్యంలో ఇప్పుడు వివాదాస్పద సాగు చట్టాలు, లఖింపూర్ ఖేరీ దుర్ఘటన, విద్యుత్ సంస్కరణలు, పెరుగుతున్న ఇంధన ధరలు, చైనా దురాక్రమణతో పాటు ఇంకా అనేక అంశాలలో మోడీ ప్రభుత్వంపై కేసీఆర్

మిగతా... 2లో



# గల్ఫ్ దేశాల్లో రంజాన్ వేడుకలు

### భారత్‌లో శనివారం రంజాన్
### రంజాన్ ప్రార్థనలకు ఏర్పాట్లు
### పాతబస్తీలో భారీ బందోబస్తు

న్యూఢిల్లీ,ఏప్రిల్21(ప్రజా మంటలు): గల్ఫ్ దేశాల్లో రంజాన్ పర్వదిన వేడుకులు భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. గురువారం నెలవంక కనిపించడంతో శుక్రవారం పండుగ నిర్వహిస్తున్నారు. అయితే, మనదేశంలో శుక్రవారం నెలవంక కనిపిస్తే శనివారం రంజాన్ పండుగ జరగనుంది. లేకపోతే.. ఆదివారం పండుగ జరుగుతుందని ముస్లిం పెద్దలు ప్రకటించారు. శుక్రవారం నెలవంక దర్శనమిస్తే.. శనివారం రమదాన్ పండుగ జరుపుకోవాలని.. లేకపోతే.. ఆదివారం పండుగను నిర్వహించుకోవాలని రుహియతే హిలాల్ కమిటీ (నెలవంక నిర్ధారణ కమిటీ )ప్రతినిధి ముఫ్తీ మహ్మద్ ఖలీల్ అహ్మద్ వెల్లడించారు. రుహియతే హిలాల్ కమిటీ శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకు దీనిపై స్పష్టతనిస్తుందని, దాని ప్రకారం పండుగ జరుపుకోవాలని ఆయన ముస్లింలకు సూచించారు. దిలాఉంటే.. ఇస్లాంలో రంజాన్ మాసం చివరి శుక్రవారానికి ఎక్కువ ప్రధాన్యం ఇస్తారు. ఈ రోజు ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు పొందుతారు. జుమ్మతుల్ విదాను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని అన్ని మసీదుల వద్ద ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా మక్కా మసీదు, పబ్లిక్ గార్డెన్స్‌లోని రాయల్ మసీదులో జుమ్మతుల్ విదా ప్రార్థనలకు ఏర్పాట్లు చేసినట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. దీంతోపాటు జీహెచ్‌ఎంసీ పరిధిలోని మసీదు పరిసరాలను కూడా శుభ్రం చేసినట్లు తెలిపారు. రంజాన్ పండుగ నేపథ్యంతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని ఈద్గాలలో సామూహిక ప్రార్థనల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గురువారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ మసీవుల్లా ఖాన్ వెల్లడించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈద్గాలలో కూడా సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

#### పాతబస్తీ భారీ బందోబస్తు

రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లింలు తరలిరానున్న మీరాలం ఈద్గా, మక్కామసీదు, పాతబస్తీలోని చౌక్ మసీదు, వజీర్‌అలీ మసీదు, హఫీజ్‌డంకా మసీదు, అఫ్జల్‌గంజ్ జామా మసీదు, సిద్దిఅంబర్ బజార్ మసీదులతోపాటు మాసాబ్ ట్యాంక్‌లోని హాకీ స్టేడియం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెవెన్ టూంబ్స్, లంగర్‌హౌజ్, సికింద్రాబాద్, మాదన్నపేట్, కొత్తపేట్,

మిగతా... 2లో




# టీ-సేవ్ నిరాహార దీక్షకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు): నిరుద్యోగ యువ తకు మద్దతుగా నిర్వహించదలచిన అఖిలపక్ష నిరా హార దీక్షకు అనుమతి మంజూరు చేసేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలంటూ వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ తరుణంలో టీ-సేవ్ నిరాహార దీక్షకు తెలంగాణ హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందిరాపార్కు వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టే నిరాహార దీక్షకు షరతులతో కూడిన అనుమతిచ్చింది. నిరాహార దీక్షకు 500 మంది కంటే ఎక్కువ పాల్గొన వద్దని దీక్షకు 48 గంటల ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించింది. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాల సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని పార్టీల ఆధ్వర్యంలో ఈ దీక్ష సాగనుంది.

# అందరూ జాగ్రత్తలు పాటించాల్సిందే..!

### మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
### కొత్త వేరియంట్‌పై భయాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్21(ప్రజా మంటలు): దేశంలో థర్డ్‌వేవ్ ముగిసి సాధారణ పరిస్థితులు నెలకొంటున్న వేళ మరో వేరియంట్ మళ్లీ భయపెడుతోంది. దీనిని ఫోర్త్‌వేవ్ అంటూ భయపడుతున్నారు. ఇటీవల ఢిల్లీ తదితర ప్రాంతాల్లో కేసులు పెరగగడం కూడా ఆందోలన కలిగిస్తోంది. అత్యంత ప్రమాదకరమైన వేరియంట్‌గా భావిస్తున్న కరోనా కొత్త వేరియంట్ ఇప్పుడు వణికిసోంది. ఈ వేరియంట్ కేసులు భారత్‌లోనూ క్రమంగా పెరుగుతుండటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. కరోనా కొత్త వేరియంట్ ఒమైక్రాన్ ప్రమాదకరమైనదే అయినా పెద్దగా మరణాలు సంభవించలేదు. దీంతో థర్డ్‌వేవ్

మిగతా... 2లో

# మెడికో ప్రీతిది ఆత్మహత్యే


- పోస్ట్‌మార్టం రిపోర్టులో వెల్లడి
- వివరాలు వెల్లడించిన సిపి రంగనాథ్
- ఆత్మహత్యకు ప్రేరేపించింది మాత్రం సైఫే
- త్వరలోనే ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామన్న సిపి



వరంగల్,ఏప్రిల్21(ప్రజా మంటలు): సంచలనం రేపిన వరంగల్ మెడికో ప్రీతి మృతి కేసుపై ఇన్నాళ్లుగా నెలకొన్న మిస్టరీ వీడింది. రెండు నెలలు అయినా ప్రీతి ఆత్మహత్య చేసుకుందా..? లేకుంటే హత్యనా..? అనేదానిపై తేలకపోగా తాజాగా పోస్టుమార్టమ్ రిపోర్టుతో కీలక విషయాలు బయటికొచ్చాయి. పీజీ డాక్టర్ ప్రీతిది ఆత్మహత్యేనని వరంగల్ సీపీ రంగనాథ్ తేల్చేశారు. పోస్టుమార్టం రిపోర్టులో ఈ విషయం తేలిందని సీపీ స్పష్టం చేశారు. ప్రీతి ఆత్మహత్యకు ప్రధాన కారణం సైఫే అని.. అతని వేధింపుల వల్లనే ఈ ఘటన జరిగిందని తేల్చారు. వేధింపులు తట్టుకోలేక ప్రీతి పాయిజన్ తీసుకుందని పోలీసులు తేల్చారు. అంతేకాదు.. ఈ కేసుకు సంబంధించి వారం, పదిరోజుల్లో చార్జ్‌షీటు దాఖలు చేస్తామని సీపీ రంగనాథ్ తెలిపారు. అయితే.. సీపీ ప్రకటనపై ప్రీతి కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి రియాక్షన్ వస్తుందో అనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పీజీ వైద్య విద్యార్థిని ప్రీతిది ఆత్మహత్యే అని వరంగల్ సీపీ రంగనాథ్ చెప్పారు. ప్రీతి పోస్టుమార్టం రిపోర్టు తమకు వచ్చిందని,

మిగతా... 2లో

## ప్రజానాడి




# వలస కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి

### విదేశాలకు వెళ్లే వారికి అండగా పోలీస్ శాఖ
### మోసాలకు గురికాకుండా చర్యలు
### సమావేశంలో డిజిపి అంజనీకుమార్ వెల్లడి




హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు): ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై విదేశాలకు వెళ్లే వారు ఏవిధమైన మోసాలకు గురికాకుండా తెలం గాణా పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపట్టిందని డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'విదేశాలకు వెళ్లే వలస కార్మికులు, ఉద్యోగుల భద్రతా, క్రమబద్ధీకరణ- పోలీస్ శాఖ చేపట్టాల్సిన చర్యలు' అనే అంశంపై డీజీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక చర్చ చేపట్టారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకై విదేశాలకు వెళ్లే వారు ఏవిధమైన మోసాలకు గురికాకుండా

మిగతా... 2లో

# పెద్దపల్లి ఎంపీగా కొప్పుల పోటీ

- ధర్మపురి అసెంబ్లీ స్థానానికి ఎవరు ?
- ఎంపీ అవకాశం అంటూ కొంతమందికి ఉద్వాసన
- భారస శాసన సభ్యులలో గుబులు




హైదారాబాద్ ఏప్రిల్ 21 (ప్రజా మంటలు బ్యూరో): రాబోయే శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థుల ఎన్నికలో పార్టీ అధ్యక్షులు కెసిఆర్ అనూహ్యమైన నిర్ణయాలు తీసుకొనున్నట్లుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత శాసన సభ్యులలో అనేక మంధిపై అవినీతి ఆరోపణలు, కార్యకర్తలలో బీఅసంతృప్తి ఉన్న నేపథ్యంలో శాసన సభ్యులను పార్లమెంట్‌కు, ఎంపిలను శాసన సభకు మారర్చాలని, కొంత మందిని ప్రక్కన పెట్టాలని నిర్ణయించుకొన్నట్లు తెలుస్తుంది. పెద్దపల్లి ఎంపీగా ఉన్న వెంకటేష్ నేతను తప్పిస్తారని ఒక వైపు ప్రచారం జరుగుతుండగా, ఆయనే ఈసారి పోటీ చేయవద్దని భావిస్తున్నట్లుగా తెలుస్తుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ ఎంపీ స్థానాన్ని గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ గెలుచుకోగా, ఆయన కూడా ఈసారి పోటీలో ఉండక పోవచ్చుని, పార్లమెంట్ కంటే ముందే వచ్చే శాసన సభ ఎన్నికల్లోనే

మిగతా... 2లో

# గల్ఫ్ దేశాల్లో రంజాన్ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి..**
కులీకుతుబ్‌షా స్టేడియం, ఎన్టీఆర్ స్టేడియంలతో పాటు వివిధ ఈద్గాలు, మైదానాల్లో ప్రత్యేక నమాజ్‌లు సాగుతాయి. రంజాన్ పండుగ భారత్‌లో మంగళవారం జరుగనుందని సమా చారం. తెలంగాణలో కూడా అదేరోజు జరపాలని మతపెద్దలు నిర్ణయించారు. పండగ నిర్ధారణకు హేతువైన నెలవంక దర్శనమివ్వక పోవడంతో ఈదుల్ ఫితర్‌కు సిద్ధం అయ్యారు. మంగళవారం రోజున పండుగను జరుపుకోవాలని నిర్ణయించారు. ముస్లిం ఉలేమాలు, ముఫ్తీలతో కూడిన రుహితే హిలాల్ కమిటీ నిర్ణయం మేరకు దీనిని జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి చంద్రవంకకు సంబంధించి సమాచారం సేకరించారు. సూర్యుడు అస్తమించిన తరువాత రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, పొరుగు రాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాల నుంచి ముస్లింలు ఫోన్లు చేసి తమకు కూడా చంద్రుడు కనిపించలేదని కమిటీకి తెలిపారు. ఈ విషయాన్ని ధ్రువీకరించుకున్న తరువాత కమిటీ పండగ ఏరోజు జరుగుతుందని ప్రకటిస్తారు.

### బిజెపిని అడ్డుకోవడమే

# బిఆర్ఎస్ ఎజెండా

**మొదటి పేజీ తరువాయి..**
విరుచుకుపడుతున్నారు. పార్టీ ఇప్పటి వరకు అనుసరిస్తున్న తటస్థ వైఖరిని వదిలి పెట్టింది. బిఆర్ఎస్‌గా పేరు మార్చుకుని జాతీయ రాకీయాల్లో మోడీకి సవాల్ విసురుతోంది. కేంద్రానికి వ్యతిరేకంగా తమ దాడిని తీవ్రం చేసారు. ఈ పార్లమెంట్ సమావేశాలను బహిష్కరించారు. మొన్నటి పార్లమెంట్ సమావేశాల్లో ఆ పార్టీ ఎంపీలు ఆదానీ వ్యవహారంలో గట్టిగానే పోరాడారు. ఈ పరిణామాలను బీజేపీ మరోలా తీసుకుంటోంది. 2023 ఎన్నికల్లో బీజేపీయే తన ప్రత్యర్థిగా కేసీఆర్ డిసైడ్ అయ్యారని ప్రచారం చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో బిఆర్ఎస్ పొత్తు పెట్టుకున్నా ఆశ్చర్యం లేదని కమలం పార్టీ నాయకులు అంటున్నారు. ఐతే, బీజేపీకి ధీటుగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార నినాదాన్ని సృష్టించే దిశగా కేసీఆర్ పావులు కదుపుతున్నట్టు కనిపిస్తోంది. ఈ పరిణామాలు తృతీయ ఫ్రంట్‌కు దారితీస్తాయా లేదా అన్నది చూడాలి.

# మెడికో ప్రీతిది ఆత్మహత్యే

**మొదటి పేజీ తరువాయి..**
వారం పది రోజుల్లో చార్జిషీటు వేస్తామన్నారు. ఇంజక్షన్ ద్వారా పాయిజన్ తీసుకుని ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ప్రీతి ఆత్మహత్యకు సీనియర్ మెడికో సైఫే కారణం అని మరోమారు చెప్పారు. ప్రీతి ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడైన మహ్మద్ సైఫ్‌కు బెయిల్ మంజూరైంది. రెండు నెలలుగా ఖమ్మం జిల్లా జైలులో రిమాండులో ఉన్న సైఫ్‌కు బుధవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. అయితే.. పూచీకత్తు, సంతకాల విషయంలో జాప్యం జరగడంతో విడుదల ఆలస్యమైంది. సాధారణ కోర్టు వాయిదా ఉండడంతో సైఫ్‌ని పోలీసులు గురువారం వరంగల్ కోర్టులో హాజరుపరిచారు. బెయిల్ ఉత్తర్వుల కాపీ వరంగల్ కోర్టు నుంచి గురువారం సాయంత్రం రావడంతో సైఫ్‌ను కోర్టు నుంచి ఖమ్మం జైలుకు తీసుకు వచ్చి సంతకాలు తీసుకుని సాయంత్రం ఆరుగంటల సమయంలో సైఫ్‌ను విడుదల చేశారు. సైఫ్ విడుదలయిన 24 గంటల వ్యవధిలోనే ఈ కేసు ఓ కొలిక్కి వచ్చింది. ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల మధ్య 16 వారాల పాటు కేసు విచారణ అధికారి వద్ద హాజరు కావాలని సూచించారు. అంతేకాదు.. మృతురాలి కుటుంబ సభ్యులను బెదిరించే ప్రయత్నం చేయకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే మాత్రం మరుక్షణమే బెయిల్‌ను రద్దు చేయాలని ఉత్తర్వుల్లో పోలీసులు కోరవచ్చని న్యాయమూర్తి తేల్చిచెప్పారు.

# పేపర్ లీకేజీ కేసులో మరో కీలక పరిణామం

### మరో ఇద్దరు అరెస్ట్

హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు): టిఎస్‌పిఎస్ పేపర్ లీకేజీ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మరో ఇద్దరు అరెస్ట్ అయ్యారు. మహబూబ్ నగర్ చెందిన మైసయ్య, జనార్ధన్ లను సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ప్రవీణ్, రాజశేఖర్, రేణుక ఆమె భర్త డాక్యా నాయక్ ఉన్నారు. రేణుక భర్త డాక్య దగ్గర ఏఈ ఏగ్జామ్ పేపర్ ను కొడుకు జనార్ధన్ కోసం మైసయ్య రెండు లక్షల రూపాయలను ఇచ్చి కొన్నాడు. తండ్రి, కొడుకులను అరెస్ట్ చేసిన అధికారులు రిమాండ్ కు తరలించారు. కాగా ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 19 మంది అరెస్ట్ అయ్యారు. .450 మందిని విచారించారు. మరోవైపు పేపర్ లీకేజీ కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఇప్పటికే సిట్ నుంచి వివరాలు అందించాలని కోర్టును ఆశ్రయించిన ఈడీ..తాజాగా నిందితులను కస్టడీకి ఇవ్వాలని నాంపల్లి కోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు ప్రధాన నిందితులైన ప్రవీణ్, రాజశేఖర్ లను కస్టడీకి ఇస్తూ అనుమతి ఇచ్చింది. అయితే వారిని చంచల్ గూడ జైల్లోనే విచారించాలని కోర్టు సూచించగా అక్కడే అధికారులు విచారించారు. ఈ విచారణలో కీలక విషయాలు రాబట్టినట్లు తెలుస్తోంది.

# వలస కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి

**మొదటి పేజీ తరువాయి..**
తెలంగాణా పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపట్టిందని డీజీపీ అంజనీ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి భారత విదేశీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఔసాఫ్ సయిద్, ఇమ్మిగ్రంట్స్ ప్రొటెక్టర్ జనరల్ జాయింట్ సెక్రెటరీ బ్రహ్మ కుమార్, అండర్ సెక్రెటరీ సుధీర్ కుమార్ మీనా, అడిషనల్ డీజీలు అభిలాష బిస్త్, సంజయ్ కుమార్ జైన్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తదితర సీనియర్ అధికారులు హాజరయ్యారు. సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలకు వివిధ వృత్తుల్లో నిపుణులైన వారిని పంపించడంలో ఇండియా అగ్రస్థానంలో ఉండగా, దీనిలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర వహిస్తోందని తెలిపారు. ప్రధానంగా నర్సింగ్, పారా మెడికల్ రంగాల్లో సుశిక్షితులైన మ్యాన్‌పవర్‌ను విదేశాలకు ముఖ్యంగా మధ్య ప్రాచ్య దేశాలకు, యూరోపియన్ దేశాలకు పంపించడంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందని వివరించారు. అయితే, ఇదేసమయంలో కరీంనగర్, జగిత్యాల, నిజామాబాద్ తదితర జిల్లాల నుండి వివిధ పనుల నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు, ఏజెంట్లు చేసే మోసాలకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కువైట్, సౌదీ అరేబియా, మలేషియా, దుబాయ్‌కు వెళ్లే ఆర్థికంగా వెనుకబడిన బలహీన వర్గాలు, నిరక్షరాస్యులు ఎక్కువగా ఈ మోసాలకు గురవుతున్నారని వెల్లడించారు. ఇటీవల కువైట్‌కు వెళ్లి మోసపోయిన మూడు కేసులను విదేశీ మంత్రిత్వ శాఖ దృష్టికి తెలంగాణ పోలీస్ శాఖ తీసుకెళ్లిందని గుర్తుచేశారు. ఇదేవిధమైన మోసాల గురించి, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కూడా విదేశీ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లిందని చెప్పారు. అయితే, రాష్ట్రంలో గుర్తింపు లేని విదేశీ నియామక సంస్థలు, అక్రమ నియామక సంస్థలు, టూరిస్ట్ ఏజెన్సీలపై గట్టి నిఘా ఉంచామని అంజనీ కుమార్ పేర్కొన్నారు. భారత విదేశీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఔసాఫ్ సయిద్ మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధి అవకాశాల పేరిట తగు అనుమతులు లేకుండా అక్రమంగా విదేశాలకు పంపే ఏజెన్సీలకై కఠిన చర్యలు చేపట్టేందుకు గాను ప్రస్తుతం అమలులో ఉన్న 1983 ఇమ్మిగ్రేషన్ చట్టం స్థానంలో సరికొత్త చట్టాన్ని ప్రవేశ పెడుతున్నట్టు వెల్లడించారు. ఈ చట్టానికి తగు సలహాలు, సూచనలు అందించేం దుకు రాష్ట్రాలకు కూడా పంపించనున్నట్టు తెలిపారు.

గత సంవత్సరం ఇండియా నుండి 3.70 కార్మికులు వివిధ దేశాలకు వలస వెళ్లారని, వీరిలో కొందరు అక్రమంగా వెళ్ళినవారు, ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారున్నారని వెల్లడించారు. దక్షణాది రాష్ట్రాలైన కేరళ, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణతో పాటు పంజాబ్ రాష్ట్రాల నుండి వలస వెళ్లిన మహిళలు ఎక్కువగా మోసాలకు గురవుతున్నారని తెలిపారు.

ప్రధానంగా విజిటింగ్ వీసాలపై గల్ఫ్ దేశాలకు అక్రమంగా వెళుతున్నారని అన్నారు. అయితే, వీరిని అక్రమంగా ఏ ఏజెంట్లు, ఎవరు పంపిస్తున్నారనే సమాచారంపై పోలీస్ శాఖ దృష్టి సాధించాలని కోరారు. పాస్ పోర్ట్ వెరిఫికేషన్ అత్యంగా వేగంగా చేయడంలో తెలంగాణా రాష్ట్రం ముందంజలో ఉండడం పట్ల కేంద్ర కార్యదర్శి అభినందించారు.

హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో దాదాపు 82 అనధికార, రిజిస్టర్ లేని రిక్రూటింగ్, కన్సల్టెన్సీ ఏజెన్సీలుండగా వీటిలో 52 హైదరాబాద్‌లోనే ఉన్నాయని తెలిపారు. మోసాలకు పాల్పడే ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకునేందుకు చట్టాల్లో మార్పులు తేవాలని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణా టామ్ కోమ్ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి, రీజినల్ పాస్ పోర్ట్ అధికారి బాలయ్య, సంజయ్ అవస్థి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ అభివృద్ధి 60 ఏళ్ల ముందుకు

### గతంలో ఎప్పుడూ లేనంతగా పురోగతి
### 7వేల ఎకరాల నుంచి 17 వేలకు సాగు
### గజ్వేల్ ఆత్మీయ సమ్మేళనంలో హరీష్ రావు



సిద్దిపేట,ఏప్రిల్21(ప్రజా మంటలు): గతుకుల గజ్వేల్‌ను బతుకుల నిలయంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. గజ్వేల్ అభివృద్ధి చెందిందో.. లేదో.. గుండె మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. ఎవరైనా గజ్వేల్‌కు ఏం చేశారని అడిగితే సీఎం కేసీఆర్ అన్ని చేశారని చెప్పాలన్నారు. 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని 6 సంవత్సరాలలో చేసి చూపాడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. గజ్వేల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి



ఒక్కరూ కష్టపడి, పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. గజ్వేల్‌కు సీఎం కేసీఆర్ రింగ్‌రోడ్డు, పార్కులు, రైల్వేస్టేషన్, డ్యామ్‌లను తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఒకప్పుడు గజ్వేల్‌లో యాసంగిలో 7 వేల ఎకరాలు సాగు అయ్యేది.. ఇప్పుడు 17 వేల ఎకరాలను సాగు చేస్తున్నారు. 60 ఏండ్ల వెనుకకు ఉన్న గజ్వేల్‌ను 60 ఏండ్ల ముందుకు కేసీఆర్ తీసుకెళ్లారు. తెలంగాణ రాకముందు సిద్ధిపేటలో ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో ఆనాడు రైతులు, చేనేత కార్మికులు చనిపోతే పక్క రాష్ట్రల నుండి విలేకరులు వచ్చి వార్తలు రాసేవారు.

ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. దేశంలో మార్పు కోసం మన కేసీఆర్ బయల్దేరారు.. మన నినాదం ఒక్కటే.. అది రైతు నినాదం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. గులాబీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గులాం గిరి చేస్తుంది తప్ప ఢిల్లీ పెద్దలకు కాదని చెప్పారు.రాష్ట్రంలో తనకు తెలిసి పార్టీలను రెండు పర్యాయాలు నిలబెట్టిన వాళ్లలో ఒకరు నందమూరి తారకరామారావు, మరొకరు సీఎం కేసీఆర్ అని మంత్రి హరీష్ రావు ప్రశంసల వర్షం గుప్పించారు సీఎం కేసీఆర్ దేశంలో మార్పు కోసం తీసుకువచ్చేందుకు బయలు దేరారని చెప్పారు. మన నినాదం ఒక్కటేనని, అదే రైతు నినాదమని తెలిపారు. తమ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గులాం గిరి చేస్తుందే తప్ప ఢిల్లీ పెద్దలకు కాదని ఆయన స్పష్టం చేశారు. నిజాలను ఎప్పుడూ ప్రజల ముందు పెట్టాలని ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పారన్న మంత్రి.. తాను తెలంగాణ రాక ముందు సిద్దిపేటలో ఎమ్మెల్యేగా ఉన్నరోజుల్లో రైతులు, చేనేత కార్మికులు చనిపోతే పక్క రాష్ట్రాల నుండి విలేకరులు వచ్చి వార్తలు రాస్తుండేనని గుర్తు చేసుకున్నారు. మునుపు గణేశ్ నిమజ్జనాలు, బతుకమ్మ పండుగలు వస్తే ఏ చెరువులో వేయాలో తెల్వక పోతుండేనని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ అభివృద్ధి గజమాల లాంటిదన్న మంత్రి హరీష్ స్పష్టం చేశారు.

# పెద్దపల్లి ఎంపీగా కొప్పుల పోటీ

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వేములవాడ స్థానం నుండి పోటీ చేయవచ్చనే ప్రచారం జరుగుతుంది. ఈ రెండు స్థానాలతో పాటు జగిత్యాల్ అజిల్లాలోని రెండు శాసన సభ నియోజకవర్గాలు కలిసి ఉన్న నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బిజేపి అభ్యర్థి డి. అరవింద్ గెలిచినా, ఈసారి ఆయన కూడా అసెంబ్లీకే క్ష్ణ్పోతి చేస్తారనే ప్రచారం ఉంది. ఈ మూడు స్థానాలలో భారాస అభ్యర్థులుగా ఎవరిని పెడతారనే దానిపట్ల ఇప్పటికీ స్పష్టమైన నిర్ణయాలు పార్టీ నుండి వెలువడకున్నా, ప్రహారంలో ఉన్న అంశాలను దృష్టిలో పెట్టుకొంటే, కరీంనగర్ నుండి మళ్ళీ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ పోటీ చేయవచ్చని అనుకొంటున్నారు. ఒక వేల ఆయనను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకోవాలను కొంటే మాత్రం, ఆ స్థానంలో మరో వెలమ అభ్యర్థిని ఎంచుకోవచ్చని అనుకొంటున్నారు. జిల్లాలో విద్యా రంగంలో పేరున్న నాయకుణ్ణి నిలబెడితే ఎలా ఉంటుందనే సర్వేలు, అభిప్రాయ సేకరణలు జరుగుతున్నాయి.

ఇక పెద్దపల్లి ఎంపీ స్థానానికి ప్ర్పుట ఎంపీ వెంకటేష్ నేత కు బదులుగా ధర్మపురి శాసన సభ్యులు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను నిలబెట్టాలని పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. నియోజకవర్గం ఏర్పడ్డాప్పది నుండి అయిదారుసార్లు ధర్మపురి నుండి గెలిచిన కొప్పుల ఈశ్వర్ కు ఈ సారి అక్కడ అంతా అనుకూలంగా ఉండక పోవచ్చని, ఆయనను మరో ప్రక్క నియోజక వర్గానికి మార్చదమే మెలనే ఆలోచనలో కూడా పార్టీ ఉన్నట్లుగా ఆగతంలో ప్రచారం జరిగింది. కానీ మారిన జ్వరిస్థితులలో ఆయనను ఎమ్మెల్యేగా అకంటే ఎంపీ గా పోటీ చేయిస్తేనే బాగుంటుందనే ప్రచారం జరుగుతుంది.

ఒక వేళ కొప్పుల ఈశ్వర్ ను ప్రక్కన పెడితే, ధర్మపురి స్థానానికి, చెన్నూరు ప్రస్తుత శాసన సభ్యులు బాల్క సుమన్ ను నిలుప వచ్చనే ప్రచారం జరుగుతుంది. బాల్క సుమన్ ధర్మపురి లేదా చొప్పదండి నియోజక వర్గం నుండి పోటీ చేయాలని భావిస్తున్నట్లు గత సంవత్సర కాలంగా అపార్తైలో గుసగుసలు వినపడుతున్నాయి. చొప్పదండి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కు ఒక వర్గం నాయకులతో అంతగా పది రావడం లేదని, ఆయనను మార్చాలని ఆ బలమైన వర్గం అధిష్టానం వద్ద పట్టుబడుతున్నట్లు, అందుకే ఇక్కడి నుండి బాల్క సుమన్ ను పోటీ చేయించాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రెండు రిజర్వేడ్ నియోజక వర్గాలలో అభ్యర్థులను మార్చడం మాత్రం ఖాయమనే ప్రచారం జోరుగా సాగుతుంది. బిజేజేపి నుండి వివేక్ వెంకట సామి ధర్మపురి నుండి లేదా చొప్పదండి నుండి శాసన సభాస్థానానికి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతుంది. ఒక వేళ ఆయన పోటీ చేస్తే, ఈ స్థానాలలో బలమైన అభ్యర్థులకై భారాస వేట మొదలు పెట్టింది. చొప్పదండి స్థానం ఆయనకు కొత్త అయినా, దానబలంతో గట్టి పోటీ ఇవ్వవచ్చని అనుకొంటున్నారు. ఇక కాంగ్రెస్ లో గతంలో ఓడిపోయిన అభ్యర్థులే మళ్ళీ పోటీలో ఉండవచ్చు. ఇప్పటి వరకు అంతకంటే బలమైన అభ్యర్థులు కొత్తగా ఎవరు కూడా పార్టీలో చేరలేదు. చేరే అవకాశాలు కూడా కనబడడం లేదు. పోగా వివేక్ పరాలమెంట్ కు పోటీ చేయాలని నిర్ణయించుకొన్న సందర్భంలో, గతంలో ధర్మపురి నుండి పోటీ చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ శిష్యుడని, ఆయన ఒత్తడి చేస్తే బిజేపిలో చెరీ ధర్మపురి నుండి పోటీ చేయవచ్చనే ప్రచారం జరుగుతుంది.

నిజామాబాద్ నియోజక వర్గానికి మళ్ళీ కల్వకుంట్ల కవితను పోటీ చేయించాలని పార్టీ భావిస్తున్నా, ఆమె శాసన సభకే పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. శాసన సభ ఎన్నికలే ముందు ఉండడం వల్ల ఎంపీ అందరూ ఎమ్మెల్యేలుగా పోటీచేయాలని, రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం దక్కించుకోవాలని తాపత్రయపడుతున్నారు. గతంలో అందరూ పాత వారికే ఎమ్మెల్యే సీట్లు ఇస్తానని ప్రకటించిన కెసిఆర్, ఈ సారి చివరి నిముషంలో అనూహ్య నిర్ణయాలు తీసుకొని, కొంతమందిని ఎంపీలు గా పోటీ చేయాలని కోరుతూ, ప్రక్కన పెడతారనే ప్రచారం కూడా జరుగుతుంది. ఇదే విధంగా రాష్ట్రమంతా అనుకోని కొత్త అభ్యర్థులను రంగమలోకి తెచ్చి, మిగతావరైకి పార్లమెంట్ ఆశ చూపే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా అవినీతి ఆరోపణలు ఉన్న వారి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకొంటారో అని పార్టీ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. శాసన సభ ఎన్నికల్లో పార్టీ మంచి మెజార్టీతో గెలిస్తే, పార్లమెంట్ ఎన్నికల్లో కొంతమంది ఇతర పార్టీలకు జంప్ అయినా పార్టీకి జరిగే నష్టం అంటూ ఏమంతగా ఉండదని భావిస్తున్నారు. ఈనెల 27న జరగబోయే కేంద్ర పార్టీ సామావేశమో ఈ అంశాలపై కొంత స్పష్టత రావచ్చని అనుకొంటున్నారు.

### మునుగోడు ఎన్నికల్లో

# 25 కోట్ల ముడుపులు

- బిజెపి ఎమ్మెల్యే ఈటెల వ్యాఖ్యలపై మండిపడ్డ రేవంత్
- భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రమాణానికి రావాలి


హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు): మునుగోడు ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ నుంచి తాను డబ్బులు తీసుకున్నట్లు బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంపీ రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈటెల రాజేందర్ రాజకీయంగా దిగజారి మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. మునుగోడు ఎన్నికల్లో రూ.25 కోట్లు కాంగ్రెస్‌కు కేసీఆర్ ఇచ్చారని రాజేందర్ దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూపాయి కూడా టీఆర్ఎస్ నుంచి గానీ, కేసీఆర్ నుంచి సాయం పొందలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మునుగోడు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన ప్రతీ రూపాయి కార్యకర్తలు చందాలు వేసుకున్నవేనని, కాంగ్రెస్ పార్టీలోని బలహీన వర్గాల నాయకులే మునుగోడు ఎన్నికలకు ఆర్థిక సాయం చేశారని రేవంత్ రెడ్డి వెల్లడించారు. వారి శ్రమను, ఆర్థిక సాయాన్ని అవమానించేలా ఈటెల మాట్లాడటం సమంజసం కాదని అన్నారు. బీజేపీ నేతలు భాగ్యలక్ష్మి అమ్మవారిని నమ్ముతారని, శనివారం సాయంత్రం 6 గంటలకు వాళ్లు నమ్మే భాగ్యలక్ష్మి టెంపుల్‌లో దేవుడిపై ఒట్టేసి చెబుతానని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. తాను తడిబట్టలతో వస్తానని వారూ రావాలన్నారు. ఒకవేళ భాగ్యలక్ష్మి టెంపుల్ కాదంటే ఏ గుడిలో అయినా తడిపబట్టలతో తాను ప్రమాణం చేస్తానని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. తనపై ఆరోపణలను ఈటెల నిరూపించడానికి సిద్ధమా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. చార్మినార్ భాగ్యలక్ష్మి టెంపుల్‌లో తడి బట్టలతో ప్రమాణం చేయడానికి తాను సిద్ధమని, రాజకీయాల కోసం ఈటెల దిగజారి మాట్లాడటం క్షమించరాని నేరమన్నారు. తనపై ఆరోపణలను రాజేందర్



24 గంటల్లో నిరూపించాలని, సాయంత్రం 6 గంటలకు భాగ్యలక్ష్మి ఆలయం వద్ద ఈటెల సిద్ధంగా ఉండాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. భాగ్యలక్ష్మి దేవుడిపై నమ్మకం లేకుంటే.. ఏ ఆలయంలో నైనా తడి బట్టలతో ప్రమాణానికి తాను సిద్ధమని రేవంత్ రెడ్డి ఈటెల రాజేందర్‌కు సవాల్ విసిరారు.

# హైదరాబాద్‌లో నరబలి కలకలం

- బాలుడిని తీసుకెళ్లి హత్యచేసిన హిజ్రా
- హిజ్రా ఇంటిని ధ్వంసం చేసిన బంధువులు
- నరబలి కాదు..హత్య అని తేల్చిన పోలీసులు
- బాలుడి హత్యపై మంత్రి తలసాని దిగ్భ్రాంతి



హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు): హైదరాబాద్‌లో అబ్దుల్ వాహీద్ అనే బాలుడి నరబలి అంటూ వచ్చిన వార్తలు సరికాదని, అది ఓ మర్డర్ అని డీసీపీ శ్రీనివాసరావు వివరించారు. బాలుడు మిస్ అవగానే సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గాలింపు మొదలుపెట్టామని, బాలుడిని చంపేసినట్లు గుర్తించామని వెల్లడించారు. ఇమ్రాన్ అనే ట్రాన్స్ జెండర్ బాలుడిని మర్డర్ చేసి ఆటో డ్రైవర్ సహాయంతో నాలాలో పడేశాడన్నారు. అబ్దుల్ వాహీద్‌ని నరబలి కాదని.. నాన్షియల్ గొడవల వల్ల మర్డర్ జరిగిందని డీసీపీ వెల్లడించారు. చిన్నారి డెడ్ బాడీని నాలాలో గుర్తించామన్నారు. బాలుడు ఇమ్రాన్ ఇంటికి ఆడుకోవడానికి వెళ్లాడన్నారు. సదరు ట్రాన్స్ జెండర్.. ఇంట్లో బాలుడిని చంపేసి బకెట్‌లో డెడ్ బాడీని పెట్టి.. గోనె సంచిలో నాలాకి తీసుకెళ్లిందని డీసీపీ శ్రీనివాసరావు వివరించారు. గురువారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటి వచ్చిన అబ్దుల్ వహీద్ అనే బాలుడు నమాజ్ చేసేందుకు బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న ఇమ్రాన్ అనే హిజ్రా పిలవడంతో బాలుడు ఆమెతో కలిసి వెళ్లాడు. వీరిద్దరు కలిసి వెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. అయితే కాసేపటికే బాలుడు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాత్రి వెతికినప్పటికీ బాలుడి ఆచూకి లభించలేదు.రాత్రి సమయంలో ఓ చోట క్షుద్రపూజలు జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న తల్లిదండ్రులు, స్థానికులు అక్కడకు వెళ్లి చూడగా పూజలు జరిగినట్లు గుర్తించారు. గురువరాం చాలా అరుదైన అమవాస్య కావడంతోనే ఈ పూజలు జరిగినట్లు గుర్తించారు. అనుమానంతో బాలుడి కోసం తీవ్రంగా గాలించగా... పక్కనే ఉన్న నాలాలో బాలుడి మృతదేహం లభించింది. అయితే అప్పటికే హిజ్రా ఇమ్రాన్ పరారీలో ఉంది. దీంతో బాలుడి మృతికి అతనే కారణమంటూ హిజ్రా ఇంటిపై స్థానికులు దాడి చేసి ధ్వంసం చేశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనతో అల్లాదున్ కోటి ఏరియా ప్రాంతంలో రాత్రంతా ఉద్రిక్తత చోటు చేసుకుంది. తెల్లవారితే రంజాన్ పండుగ జరుపుకోనున్న సమయంలో బాలుడు ఈ విధంగా చనిపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇమ్రాన్ ఒక్కడేనా ఇంకెవరైనా సహాయం చేశారా అనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే రంజాన్ పండుగ వేళ ఈ విషాదం చోటు చేసుకోవడంతో బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బాలుడి హత్యపై మంత్రి తలసాని

నగరంలోని సనత్‌నగర్‌లో ఎనిమిదేళ్ల బాలుడి మృతిపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. బాలుడి మృతి చాలా బాధాకరమని ఆవేదన చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే మంత్రి పోలీసుల అధికారులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. దోషులు ఎంతటి వారైనా చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. సనత్‌నగర్‌లోని అల్లాఉద్దీన్ కోటికి చెందిన అబ్దుల్ వాహిద్ దారుణ హత్యకు గురయ్యాడు. అమావాస్య వేళ బాలుడిని ఇమ్రాన్ అనే హిజ్రా బలి ఇచ్చినట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. గతరాత్రి ఓ ప్రాంతంలో క్షుద్రపూజలు జరిగినట్లు గుర్తించారు. పక్కనే ఉన్న నాలా సమీపంలో బాలుడి మృతదేహం లభ్యమైంది. దీంతో హిజ్రానే బాలుడిని చంపాడంటూ కోపంతో ఊగిపోయిన స్థానికులు హిజ్రా ఇంటిపై దాడి చేసి ధ్వంసం చేశారు.

## రాజారావుకు అభినందనల వెల్లువ

### గాంధీ సూపరింటెండెంట్ గా 3 ఏండ్లు పూర్తి

### కరోనా పాండమిక్ లో విశేష సేవలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** తెలంగాణ లోనే ప్రముఖ ప్రభుత్వ దవాఖానగా పేరుగాంచిన గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్గా శుక్రవారం నాటికి మూడు ఏండ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ప్రొఫెసర్ ఎం.రాజారావును ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కరోనా పాండమిక్ లో రెండేళ్ళ పాటు ఆసుపత్రికే పరిమితమై, వేలాది మంది కోవిడ్ పాజిటివ్ పేషంట్లను కాపాడిన గాంధీ మెడికల్ టీమ్ కు మార్గదర్శిగా ఉండి, ముందుండి నడిపించిన రాజారావు సేవలు



చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు అభినందించారు. కుటుంబానికి దూరంగా , పేషంట్ల కు దగ్గరుండి వైద్య సేవలందించి, వారిని కాపాడిన రాజారావు ఫోటోను ఇప్పటికీ కొందరు తమ ఇండ్లల్లో పెట్టుకోవడం ఆయన పనితీరును తెలుపుతుందని వారు కితాబు నిచ్చారు. గాంధీలో కోవిడ్ పేషంట్లకు అందించిన వైద్యం గురించి బ్రిటిష్ మెడికల్ జర్నల్ లల్లో 20 కి పైగా ఆర్టికల్స్ పబ్లిష్ అయ్యాయని వారు గుర్తు చేశారు. జీనోమ్ సీక్వెన్సింగ్ లో వెలుగు చూసిన మ్యూటేషన్ చెందిన పది రకాల కరోనా సబ్ వేరియంట్లలో రెండింటికి ఎమ్ఆర్ఆర్ (ఎం. రాజారావు) పేరు పెట్టి ప్రభుత్వం ఆయనకు గుర్తింపునిచ్చింది. కార్యక్రమంలో డిప్యూటి సూపరింటెండెంట్ లు డా. శోభన్ బాబు, డా. నర్సింహారావు నేత, ఆర్ఎంవో లు డా. జయకృష్ణ, డా. వెంకటరమణ, డా. రాము, వైద్యులు, పీజీ స్టూడెంట్స్, జీడీఎక్స్ సెక్యూరిటీ చీఫ్ ఆఫీసర్ శివాజీ, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది ఉన్నారు.

## పశువుల వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఇస్కో సంస్థ

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని పశు వైద్యశాల నందు ఇఫ్కో సంస్థ పశు వైద్య శిబిరం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇఫ్కో జిల్లా మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ, నేల ఆరోగ్యాంగా ఉంటేనే పశువులు



మరియు మానవాళి ఆరోగ్యాంగా ఉంటుందని తెలిపారు, రసాయనిక ఎరువుల వినియోగాన్న తగించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని వివిధ రకాల పంటల కు సంబంధించిన ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. అనంతరం పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాడి పశు సంరక్షణ గురించి వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించి, ఆవులకు పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు జిల్లాల పవన్, గ్రామ ఉపసర్పంచ్ రాం రెడ్డి, డైరెక్టర్ ఎలిసే రాజు, రైతులు నేమూరి సత్యనారాయణ, గుజ్జుల నర్సారెడ్డి, రెబ్బటి రాజేందర్, ఐలాపురం భూమారెడ్డి, ముక్కెర శీను, బక్కి నరేష్, జవ్వాజి రాకేష్, వేణు, చిన్నయ్య, వైద్య అధికారులు మరియు సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

## మెగా ఇంపాక్ట్ ప్రోగ్రాం పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** శుక్రవారం జగిత్యాల పట్టణ కేంద్రంలో మెగా ఇంపాక్ట్ ప్రోగ్రాం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్. ఆవిష్కరణ అనంతరం కరీంనగర్ లో ఏప్రిల్ 25, 26వ



తారీఖున వి కన్వెన్షన్ లో జరిగే కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ....జగిత్యాల జిల్లా పలు మండలాల్లో గ్రంధాలయ సంస్థ కార్యాలయంలో గ్రూప్ జాబ్స్ కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని, విద్యార్థులు మరియు నిరుద్యోగ యువత కు మెగా ఇంపాక్ట్ ప్రోగ్రాం కు హాజరు కాగలరని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెగా ఇంపాక్ట్ సభ్యులు కొలగాని నరేష్, వావిలాల పవన్, బొండ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హౌసింగ్ బోర్డు కాలనీలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందులు జాతీయ సమైక్యతకు నిదర్శనమన్నారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే దసరా, సంక్రాంతి, ఉగాది పండుగల సందర్భంగా సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నామని, క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్ పెన్షనర్స్ కు విందు ఏర్పాటు చేస్తూ మత సామరస్యాన్ని చాటుతున్నామన్నారు. దివ్య ఖురాన్ గ్రంధం రంజాన్ మాసం లోనే ఆవిర్భవించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, రఘుపతి, ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్, ఎం.డి. యాకూబ్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. అశోక్ రావు, మహిళా కార్యదర్శి బి. కరుణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు ఎం.డి. సైఫోద్దీన్, మెట్పల్లి అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి మురళీధర్, మల్యాల్ అధ్యక్షుడు యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావ్, వివిధ యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సహజీవనం పేరిట 35 లక్షలు స్వాహా..!

- అమాయక వికలాంగ మహిళతో సహజీవనం
- పెళ్లి చేసుకొని మోసం చేసిన మహిళ
- డబ్బులు అడిగితే గుండాలతో కొట్టించిన వైనం
- ఎట్టకేలకు ఎస్.పి. ఆఫీసుకు చేరిన పంచాయతీ

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** పుట్టుకతో దివ్యంగురాలైన ఓ యువతి కాళ్ళు లేకున్నా చిన్న కిరాణంతో స్వయం ఉపాధి పొందుతుండగా పక్కింటికి చెందిన ఓ యువతి ఈ వికలాంగురాలితో స్నేహం చేసి శారీరక సంబంధం పెట్టుకొని 35 లక్షల వరకు డబ్బులు గుంజి గుండాలతో కొట్టించగా చివరకు జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన ఇది. వివరాల్లోకి పోతే మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గ్రామానికి చెందిన ఓ వికలాంగ యువతి కిరాణా దుకాణం పెట్టుకొని జీవనం కొనసాగిస్తోంది. తల్లి తండ్రుల మరణాంతరము వచ్చిన డబ్బును మధింపు చేస్తూ వ్యాపారంలో వచ్చిన డబ్బులను పోగు చేస్తోంది. ఈ వికలాంగురాలి సొమ్ముపై కన్ను పెట్టిన పక్కింటికి చెందిన నర్మద అనే యువతి ఈ వికలాంగురాలితో శారీరక సంబంధం పెట్టుకొంది. సమాజము ఏమనుకొన్నా పట్టించుకొనేది లేదనే మాయమాటలు చెప్పి ఆ వికలాంగులారికి మాయమాటలు చెప్పి 11 లక్షల 70 వేల రూపాయల వరకు ఫోన్ పే ద్వారా లాక్కున్న నర్మద మరో 23 లక్షల 30 వేల రూపాయల వరకు నగదుగా పొందిందని బాధితురాలు పేర్కొంది. ఎట్టకేలకు నర్మదకు ఇంట్లో వాళ్లు పెళ్లి సంబంధాలు చూడగా ఒక పోలీసుతో నర్మదకు పెళ్లి జరిగింది. ఈ సమయంలో నాకు పెళ్లి జరిగినా, నా భర్త లేని సమయంలో నీతో సహజీవనం చేస్తానని మాట ఇచ్చిందని ఎంగేజ్ మెంట్ సమయంలో నర్మద లక్ష రూపాయలను తీసుకొన్నట్లు బాధితురాలు పేర్కొంది. అలాగే పెళ్లికి తులం బంగారం తీసుకొందని తీరా పెండ్లి జరిగి



భర్తతో కాపురం చేసుకొంటున్న నర్మద అప్పటి నుంచి బాధితురాలిని పట్టించుకోవడం మానేసిందని చివరకు నా డబ్బులు ఇవ్వమని వికలాంగురాలైన బాధితురాలు అడిగితే వాల్గొండ ఊర్లో ఆరుగురు గుండాలతో విచక్షణారాహిత్యంగా కొట్టించగా బాధితురాలు మల్లాపూర్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా చికిత్సకై జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఉన్న బాధితురాలు తమ సంఘం జగిత్యాల జిల్లా దివ్యాంగుల హక్కుల సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు లంక దాసరి శ్రీనివాస్ ను ఆశ్రయించగా జిల్లా ఎస్పీకి బాధితురాలి పక్షాన ఫిర్యాదు చేరింది.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రణకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని మంత్రి హరీష్ రావుకు వినతి

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** ఆర్బిఐ స్ఫూర్తి ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి లేఖ రాయాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశు రామ్ తెలంగాణ ఆర్థిక శాఖ మంత్రి టి. హరీష్ రావు టి.యస్. యంఐడిసి చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ కు హైదరాబాద్ తన క్యాంప్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డా. జేరిపోతుల పరశురామ్ మాట్లాడుతూ.... 125 అడుగుల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రపంచమే హర్షిస్తుంది వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 30న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం ప్రారంభిస్తున్నారు. ప్రారంభించే ముందే కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముదిరించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇవ్వాలని గతంలో రెండుసార్లు కలిసి వినతి పత్రం ఇవ్వడం ఇది న్యాయమైన డిమాండ్ దీనికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి టి. హరీష్ రావు మాట్లాడుతూ.... విషయాన్ని సి.ఎం. దృష్టికి తీసుకువెళ్లుతానని భారత రాజ్యాంగం పట్ల అంబేద్కర్ పట్ల గౌరవం ఉంది కనుకనే 125 అడుగుల



అంబేద్కర్ విగ్రహాన్ని, సచివాలాయనికి అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందని, అంబేద్కర్ ఆశయా సాదనే లక్ష్యం విగ్రహం అంటే విప్లవం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రావెల రవి, మిద్దెపాక సిద్దులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 10 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో లబ్దిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 7 వేల మందికి పైగా సీఎం సహాయనిధి ద్వారా లబ్ది పొందారని అన్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎం సహాయనిది ఆంధ్ర కే పరిమితం అయ్యేవనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కిడ్నీ వ్యాధి గ్రస్తుల కోసం 103 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో 1 కోటి 80 లక్షలతో సిటీ స్కాన్ ఏర్పాటు. 4 కోట్లతో తెలంగాణ డయాగ్నొస్టిక్ ఏర్పాటు ద్వారా 56 వ్యాధులకి ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు. ఆరోగ్యశ్రీ లో అదనం గా కొన్ని



వ్యాధులను చేర్చడం వల్ల పేదలకు ఉపయోగంగా మారిందని, ఆరోగ్య శ్రీ నిర్వీర్యం అనేది పచ్చి అబద్ధాలు అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కొన్ని అనివార్య ఘటనలు జరిగినా, ప్రైవేట్ ఆసుపత్రిలో సైతం అవుతుంటాయి సహజమని ప్రజలు దైర్యంగా ఉండాలని,అసత్య ప్రచారాలు నమ్మవద్దని అన్నారు. జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 100 పడకల ఆసుపత్రి ఉంటే నేడు 330 పడకల ఆసుపత్రిగా మారింది అని అన్నారు. గతంలో 30 మంది వైద్యులు ఉంటే నేడు 150 మంది వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి అని అన్నారు. కొన్ని అనివార్య ఘటనలు ప్రతి ఆసుపత్రిలో జరుగుతూ ఉంటాయి. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు, సర్పంచులు, ఎంపీటీసీ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో రాష్ట్ర పద్మశాలి సంఘ సమావేశం

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** పద్మశాలి సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం శుక్రవారం జనగామలో నిర్వహించారు. జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు రామ శ్రీనివాస్ జనగామ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు పాల్గొని మాట్లాడుతూ.... రానున్న రోజుల్లో పద్మశాలి సంఘాన్ని బలోపేతం చేసే విధంగా అందరం ఐకమత్యంగా ఉంటూ పద్మశాలి కుటుంబాల గడపగడపకు పద్మశాలి కుల సభ్యత్వాలను తీసుకువెళ్లి అత్యధికంగా సభ్యత్వాలు చేసుకుని రాష్ట్ర ఎన్నికల ద్వారా అధ్యక్షుడిని నియమించుకుందామని తెలిపారు. ఐకమత్యంగా ఉంటూ రాబోయే ఎన్నికల్లో పద్మశాలి ప్రాధాన్యమున్నచోట ఎమ్మెల్యేలుగా అవకాశాలు కల్పించాలని, ఇప్పుడున్న ఏ పార్టీలు నుంచి కానీ శాసనసభ్యులుగా పార్లమెంటులో సభ్యులుగా లేకపోవడం వల్ల కులానికి అన్యాయం జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వాలు నమోదు చేసుకుని మన కులనీ ఐక్యతను చారుదామని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రామ శ్రీనివాస్ దంపతులను పద్మశాలి సంఘం తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారత టిసి సొసైటీ జనగామ అధ్యక్షులు గుర్రం నాగరాజు, జనగామ పోపా ప్రధాన కార్యదర్శి అక్కల దేవి సింహాద్రి, పోపా



మాజీ అధ్యక్షులు భోగ రాందయాకర్, మచ్చ బాల్ నర్సయ్య, పోపా ఉపాధ్యక్షులు దోర్నాల కుమార్, కాముని శ్రీనివాస్, పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్, పోపా సహాయ కార్యదర్శులు మాదాసు ఎల్లయ్య, నల్ల ఆంజనేయులు, మంగళంపల్లి జనార్దన్, నల్ల యాదగిరి, నల్ల ఆంజనేయులు, ఏల సురేష్, సామల పరమేశ్వర్, బిర్రు సత్యనారాయణ తదితులు ఉన్నారు.

భారతీయ కిసాన్ సంఘం ఆధ్వర్యంలో ఈదురు గాలులకు వర్షాల వల్ల నష్టపోయిన పంటలను గుర్తించి మామిడి, వరి, నువ్వుల పంటలకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోరుతూ మల్లాపూర్ ఎమ్మార్వో కి మెమోరండం ఇవ్వడం జరిగింది.



### రూ. 50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 14 వ వార్డు హనుమాన్ ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి,ఆలయం వద్ద 4.60లక్షల తో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం 23 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి, 5 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్,5 లక్షలతో



మున్నూరు సంఘం భవనానికి,10 లక్షలతో డ్రైనేజి,10 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు కూతురు పద్మ, మల్లికార్జున్, కూతురు రాజేష్,పాంబాల రామ్ కుమార్, కుసరి అనిల్, చుక్క నవీన్, కోరే గంగమల్లు,పిట్ట ధర్మరాజు, కమిషనర్ డా. నరేష్, డీఈ లు రాజేశ్వర్, మిలింద్, ఏఈ శ్రావణ్,రజమల్లయ్య,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉప అధ్యక్షులు ఓల్లెం మల్లేశం,దుమాల రాజ్ కుమార్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,అడువల లక్ష్మన్,వల్లేపు మొగిలి, యూత్ అధ్యక్షులు కత్రోజ్ గిరి, ఎల్. వెంకటి, బండారి విజయ్,గంగాధర్, పుల్ల మల్లయ్య, ఏనుగుల రాజు, బుసి అర్జున్, లింగారెడ్డి, అభి శ్రీనివాస్, బొక్కల నర్సయ్య, భారతపు రెడ్డి, పురెళ్ల రాజు, బండారి రాజు, నలువాల శేఖర్, సుద్దాల గంగాధర, ప్రశాంత్, ఏనుగుల గంగాన్న, బూసి రాములు, నాయకులు, రైతులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## లలితా మాత ఆలయంలో ఘనంగా లలితా సహస్రనామ పారాయణం

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** పొలాస శివారులోని శ్రీ లలితా మాత ఆలయంలో వైశాఖమాస ప్రథమ శుక్రవారం పురస్కరించుకొని, ఆలయంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణము, మణిద్వీప వర్ణన, పారాయణము, సామూహిక కుంకుమ పూజలు



,మరియు సామూహిక సౌందర్యలహరి పారాయణం ,అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి శుక్రవారం ఆలయంలో శ్రీ లలితా సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన ,కుంకుమ పూజలు అన్న ప్రసాదం ఉంటుందని నిర్వాహకులు చెల్లం స్వరూప సత్తయ్య తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.ఈనాటి కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య , సౌందర్యలహరి గ్రూపు సభ్యులు, కాసింపేట మానస వరం, శ్రీ మానసా దేవి మహా క్షేత్రం ప్రధానార్చకులు మామిడాల నాగ సాయి శర్మ మరియు పాంపట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, పాల్గొన్నారు.

## మల్యాల మండల కేంద్రంలో న్యాయ సలహా కేంద్రం

**మల్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం మల్యాల మండల కేంద్రంలోని రైతువేదిక లో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా జడ్జ్ ప్రసాద్ హాజరు అయి రైతులకు భూమి తగాదాలు ఎలా నివారించాలో సూచించారు. ఈ కార్యక్రమం మల్యాల ఎంపీపీ మిట్టపెల్లి విమల, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మిట్టపెల్లి సుదర్శన్, ఫ్యాక్స్ చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి, మధుసూదన్ రావు, ఏఎంసి చైర్మన్ కోరండ్ల నరేందరెడ్డి, అసం శివ కుమార్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్పోరేట్లపై ఉన్న ప్రేమ రైతులపై ఏదీ!

మనదేశంలో కార్పోరేట్ రంగాలకు ఇస్తున్న ప్రోత్సాహకాలు అన్నం పెడుతున్న రైతులకు ఇవ్వడం లేదు. వారిని బిచ్చగాళ్లుగా చూస్తూ చేతులు విదిలిస్తున్నాం. బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. కార్పోరేట్ కంపెనీల యాజమాన్యాలతో రాసుకు పూసుకు తిరుగుతున్న ప్రభుత్వాధినేతలు అందులో పైసవంతు విలువ రైతులు ఇవ్వడం లేదు.అన్నదాతల విషయంలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉండడంతో మనదేశంలో తిండి గింజలను అధికదరలకు పెట్టి కొనుక్కుంటున్నాం. నిరంతరం శ్రమించినా వారికి అప్పులు మిగులు తున్నాయి. ఆస్తులు కరుగుతున్నా..కష్టాల నుంచి బయటపడడం లేదు. కార్పోరేట్లు చేస్తున్న దేమిటో.. వీరు చేయలేని దేమిటో ప్రభుత్వాలు గుర్తించాలి. స్వాతంత్ర్యం లభించి ఏడు దశాబ్దాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతు న్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అల వాటు చేసుకున్న పాలకులు వారిని దేశ ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయ రంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. నిజానికి దేశ ఆర్థిక చోదక శక్తిగా రైతులు ఉంటున్నారు. అన్నదాతలు వ్యవసాయం బంద్ చేస్తే కార్పోరేట్ కంపెనీలు కూడా మూతపడాల్సిందే. అలాటి వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసు కోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా వరి, గోధుమలు, జొన్న, మక్కజొన్న ,కందులు, మిరప, మినుములు, పెసర వంటి అనేక పంటల ను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు.ఇతర దేశాలనుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆపడంతో పాటు..మన రైతును అవసరమైన పంటలు పండించేలా ప్రోత్సహించాలి. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుంది. పంటల విధానంలో మార్పులు రావా



లని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో కోరుకుం టున్నారు. వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించి, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే దేశానికి, ప్రపంచానికి అన్నం పెట్టే స్థోమత మన అన్నదాతలకు ఉంది. అనేక ఛోటామోటా కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు, పంటల కొనుగోళ్ల సమస్యలకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్య విప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకో వాల్సిన తరుణంలో వారి జీవితా లతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని చెబుతున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. అయితే ధాన్యం కొనుగోళ్ల వ్యవహారన్ని పక్కన పెట్టిన పాలకులు దీనిపై రాజకీయం చేస్తున్నారు. ధాన్యం విషయంలో అవసరమైతే రైతులను చైతన్యం చేయాలి. ఏ పంటలు వేయాలో తెలియ చేయాలి. పండిన పంటలను కొరుగోలు చేయడం.. వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చే యంత్రాంగం అసవరం. కానీ అందుకు భిన్నంగా రాజకీయ చేయడం వల్ల నష్టపోయేది ప్రజలే అని గ్రహించాలి. పోటాపోటీ ధర్నాలు,ర్యాలీలు, విమర్శలతో రాజకీయ లబ్ది పొందగ లమేమో కానీ రైతుల సమస్యలను మాత్రం పరిష్కారం కావు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్రప్రభుత్వాఉ కేంద్రంపైనా..కేంద్రం రాష్ట్రాలపైనా నిందలు వేసి తప్పించుకోవడం సరికాదు. ఇది ప్రభుత్వం.. పార్టీల మధ్య పోరాటం కాదని గుర్తించడం లేదు. ఇది ప్రభుత్వాల మధ్య యుద్ధం మాత్రమే కాగలదు. రైతు పండించిన పంట కల్లాలు, మార్కెట్ యార్డ్‌లు, చివరకు రోడ్లపై కూడా ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తుంది.. కానీ, గిట్టుబాటు ధర చెల్లించి రైతు నుంచి పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వాలు పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్న తీరు దారుణం కాక మరోటి కాదు. వడ్లు పండించాలని ఒకరు, పండించవద్దని మరొకరు.. ఇలా రైతులను గందరగోళంలోకి నెట్టేస్తున్నారు.. పంట దిగుబడులు పెరగడం ఒక కారణం అయితే.. ఆ స్థాయిలో కొనుగోళ్లు జరగకపోవడమే సమస్యకు అసలు కారణంగా మారింది. దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురియడంతో..సాగు విస్తీర్ణం పెరగడం, పుష్కలంగా పంట పడుతోంది.. ఇక, వరి పెద్ద మొత్తంలో సాగు చేస్తున్నారు.. సాధారణంగా వడ్లను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తూ వస్తుంది. వరి పండే రాష్ట్రాల నుంచి వాటిని కొనుగోలు చేసి అవసరం ఉన్న రాష్ట్రాలకు సరఫరా చేయడం వారి బాధ్యత.. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. వీటిని అధ్యయనం చేయడం.. నిపుణుల సలహా తీసుకోవడం ద్వారా సమగ్ర పంటల విధానం అమల్లోకి తీసుకుని రావాలి. అలా చేస్తే తప్ప దేశంలో ఆహారధాన్యాల కొరత రాదు. ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

“ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని “యూ ట్యూబ్”లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## ఏనుగు కిరీటం

ఒక అల్లరి కోతి చెట్టు కొమ్మపై కూర్చోంది. అప్పుడే ఆ దారి వెంబడి ఒక ఏనుగు వెళుతోంది. కోతి ఆ ఏనుగును ఆపి “ఏనుగు మామా! నమస్కారం” అని అంది. ఏనుగు ఆశ్చర్యపోయి “ ఇదేమిటి ? కోతి అల్లుడూ! ఎన్నడూ లేనిది ఈరోజు నాకు నమస్కారం పెడుతున్నావు” అని అంది. అప్పుడు కోతి నవ్వి, “ఏనుగు మామా!నీవు రాజువు. అందుకే నీకు నమస్కారం “అని అంది .

అప్పుడు ఏనుగు “అయ్యో అల్లుడూ! నేనేమిటి ?రాజునేమిటి?



సింహం ఉండనే ఉందిగా” అని అంది. “ ఆ సింహం కాదు. నీవే రాజువు. ఇంత పెద్ద ఆకారం గల నీవెక్కడా? చిన్న ఆకారం గల ఆ సింహం ఎక్కడా” అని అంది ఆ అల్లరి కోతి. అప్పుడు ఆ ఏనుగు “నీవు నన్ను పొగడుతున్నావు. సింహం పరాక్రమం ముందు నేనెంత ?”అని అంది ఏనుగు.

“ అదేం కాదు! ఎవరి పరాక్రమం, గొప్పతనం వారిదే. శాకాహారులలో అందరికన్నా పెద్ద ఆకారం గల జంతువువు నీవు. అందువల్ల నీవే రాజువు “అని అంది కోతి. అప్పుడు ఏనుగు సంతోషించింది . వెంటనే కోతి” రాజుకు కిరీటం ఉండాలి. నేను ఈ రోజే శాకాహార జంతువులన్నింటికీ నీవే రాజువని చెబుతాను “అని ఒక కాగితం కిరీటాన్ని తెచ్చి ఏనుగు తలపై కట్టింది. ఏనుగు ఎంతో సంతోషించింది.

ఆ ఏనుగు అక్కడి నుండి ముందుకు కదిలింది .దానికి దారిలో ఒక జింక కనిపించింది. ఆ జింక దానిని చూసి బిగ్గరగా నవ్వింది. ఏనుగు అది తన కిరీటాన్ని చూసి నవ్విందని అనుకొని” ఇది కోతి పెట్టింది .అది నన్ను ఈరోజు రాజును చేసింది “అని ఆ జింకతో అంది .అప్పుడు జింక నవ్వి “సరే గజరాజా !నమస్కారం “అని అంది. ఆ ఏనుగు ఎంతో సంతోషించి ముందుకు కదిలింది.

దానికి కొద్ది దూరం పోయిన తర్వాత ఒక జిరాఫీ ఎదురైంది . అది కూడా ఏనుగుని చూసి నవ్వింది. ఏనుగు అది తన కిరీటాన్ని చూసి నవ్విందనుకొని సిగ్గుపడి “ఈ కిరీటాన్ని ఆ కోతి పెట్టింది .నేను పెట్టుకోలేదు. నేను రాజును కాను మొర్రో అన్ననూ ఆ కోతి వినలేదు. మీ అందరూ నన్ను చూసి నవ్వుతున్నారు. నేనేం చేసేది?” అని అంది .అప్పుడు జిరాఫీ కూడా నవ్వి” ఏనుగు రాజా! నమస్కారం “ అని అంది. ఏనుగు అది తనను గౌరవించినందుకు ఎంతో సంతోషించింది.

ఆ తర్వాత ఏనుగు మరింత ముందుకు కదిలింది. అప్పుడు దానికి ఒక ఎలుగుబంటి ఎదురైంది. ఆ ఎలుగుబంటి కూడా ఏనుగుని చూసి ఒకటే నవ్వు. అప్పుడు ఏనుగు “ఎందుకలా నవ్వుతావు ? ఈ కిరీటాన్ని ఏదో కోతి పెట్టిందని దాని మనసు బాధ పెట్టలేక పెట్టించుకున్నాను. నాకు రాజు కావాలని ఏమాత్రం ఆశ లేదులే !ఎలుగు అల్లుడూ! ముందు అది అడవి మొత్తానికి నన్ను రాజునంటే నేను ఒప్పుకోలేదు. చివరికి మా శాకాహారులకు నీవు రాజు అని అంటే మాత్రం పెద్దగా ఉన్నానని నేను అంగీకరించాను” అని చెప్పింది. అప్పుడు ఎలుగుబంటి నవ్వును ఆపి “అలాగా గజ రాజా! నీకు నమస్కారం “అని అంది. ఏనుగు ఎంతో సంతోషించింది.

ఆ తర్వాత ఏనుగు ఇంకా కొంచెం ముందుకు వెళ్ళగానే దానికి ఒక కుందేలు ఎదురయింది. అది కూడా ఏనుగును చూసి ఆపకుండా పకపకమని నవ్వింది. అప్పుడు ఏనుగు ఇది కూడా తాను కిరీటం ధరించినందుకు నవ్విందని భావించి” కుందేలా ! నాకు ఈ కిరీటాన్ని కోతి వద్దు మొర్రో అన్నప్పటికీ పెట్టింది .నేను ఏం చేయాలి ?మీరందరూ నమస్కారం అంటుంటే బాగానే ఉన్నా, మీరు నవ్వితే నాకు ఏదోలా ఉంది “అని అంది.

అప్పుడు కుందేలు నవ్వు ఆపుకోలేక “గజరాజా! నీకు నా నమస్కారం “అని ఇంకా నవ్వ సాగింది. అప్పుడు ఏనుగు “ ఏమిటి ?అందరూ నన్ను చూసి నవ్వుతారు తప్ప నాకు ఏమీ చెప్పరు . నేను ఏమైనా తప్పు చేశానా! ఆ కోతికి నేను రాజు కానని ఈ కిరీటాన్ని తీసేయమని చెబుతాను” అని అంది .

అప్పుడు కుందేలు” అయ్యో ఏనుగు మామా! నేను నవ్వింది అందుకు కాదు. ఆ కిరీటం పైన... “నేను తిమ్మన్నను”... అని వ్రాసి ఉంది .అందుకే నవ్వు వచ్చింది .ఆ కోతి నిన్ను అల్లరి పెట్టడానికి ఈ పని చేసింది. పాపం అమాయకుడవు !నీకు ఏమీ తెలియదులే !ఆ కిరీటం పైన దాని పేరు వ్రాసి ఉంది. అందుకే నాకు నవ్వు వచ్చింది “అని అంది. “ ఔను !అయితే మరి జిరాఫీ, జింక, ఇంకా ఎలుగు నాకు ఈ సంగతి చెప్పనేలేదు” అని అంది ఏనుగు . “ఎలా చెబుతాయి ?...”నేను తిమ్మన్నను” అని చదివిన వారికి ...వారే తిమ్మన్న.... అదే కోతి అయిపోతారు కదా! .ఇది ఆ కోతి చేసిన పని అని వారికి తెలుస్తూనే ఉంది. అందువల్ల అవి చెప్పలేదు. అయినా నీవు ఏమైనా అనుకుంటావని కావచ్చు. నీవు రాజుగా ఉంటే ఫర్వాలేదు. కానీ ఈ కిరీటం తీసి మరొక కొత్త కిరీటం పెట్టించుకో! నీకు పాపం చదువు రానట్టుంది. వాటన్నింటికీ చదువు వచ్చు .అందుకే ఆ కిరీటం పైన ఉన్న దాన్ని చూసి అవి నవ్వాయి తప్ప నిన్ను చూసి కాదు. ఆ అల్లరి కోతి నిన్ను ఆట పట్టించింది” అని అంది .

అప్పుడే అక్కడికి వచ్చిన జింక, జిరాఫీ ,ఎలుగుబంటి ఆ కోతిని నిందించాయి. అదే సమయంలో అక్కడికి వచ్చిన కోతి ఆ మాటలు విని” నేను ఏనుగు మామను చదువుకోడానికి నాతోపాటు రమ్మంటే రాలేదు. అందుకే దానికి బుద్ధి చెబుదామని అలా నా పేరు వ్రాశాను!” అని అంది.

అప్పుడు ఏనుగు “ఔను. ఈ కోతి చెప్పింది నిజం. ఇక నేను కూడా మీ వలెనే చదువు నేర్చుకుంటాను . ఇది కోతి తప్పు కాదు. నాకు బుద్ధి రావడానికి ఇది చేసిన మంచి పని . అది నా శ్రేయోభిలాషి” అని అంది. ఆ మాటలు విని దానిలో వచ్చిన మార్పును చూసి కోతితో పాటు మిగిలిన జంతువులు కూడా ఎంతో సంతోషించాయి.

– సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి, 9908554535

## లింగాయత మత స్థాపకుడు.....బసవేశ్వరుడు

### వైశాఖ శుక్ల తృతీయ బసవేశ్వరుని 889వ జయంతి

సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడు. హైందవ



మతాన్ని సంస్కరించి, లింగాయత ధర్మాన్ని ఆయన స్థాపించారు. బసవేశ్వరున్ని (1134%--%1196) బసవన్న, బసవుడు అని, విశ్వగురు అని పిలుస్తారు. వైదిక కర్మలంటే చిన్నతనం నుంచే ఆయనకు నచ్చేది కాదు. కర్ణాటకలోని బాగేవాడి జన్మస్థలం. తండ్రి మాదిరాజు, తల్లి మాదాంబ. చిన్న వయసులోనే శైవ పురాణ గాథలను అవగతం చేసుకున్న బసవనికి కర్మకాండపై విశ్వాసం పోయింది.

బసవనకు – ఎనిమిదవ యేటనే తండ్రి ఉపనయనము చేయ నిర్ణయించగా, తాను కర్మ బంధనములను త్రెంచుటకై జన్మించానని, ఉపనయనము చేయుట వలదని వారించి, తల్లిదండ్రులను వదలి, కూడల సంగమ అనే పుణ్యక్షేత్రం చేరి, బసవుడు అక్కడ వేంచేసియున్న సంగమేశ్వరుణ్ణి నిష్టతో ధ్యానించారు. దేవుడు కలలో కనిపించి బసవనికి అభయ మిచ్చాడని, దేవుని ఆనతి మేరకు, మంగళవాడ (కళ్యాణ పురం) చేరుకున్నారని చెపుతారు.

ఆయన 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన, బిజ్జలుని కొలువులో చిన్న ఉద్యోగిగా చేరి, రాజు భాండాగారానికి ప్రధాన అధికారియై, భండారీ బసవడుగ ఖ్యాతినొందారు. సామర్థ్యం, నిజాయితీతో, ఆయన బిజ్జలుని ప్రధానామాత్యుడిగా ఉన్నత పదవి పొందారు.

ఒక వైపు రాజ్యపాలనలో ప్రధాన భూమిక నిర్వహిస్తూనే, బసవన్న వచన సాహిత్యంతో, ప్రజలందరినీ కులమతాలకతీతంగా ఏకం చేసారు. ఆయన బోధనల లోని సమదృష్టి ఎందరినో ఆకర్షించింది. వీరశైవ మతానికి తిరిగి పట్టం కట్టిన బసవని ఖ్యాతి కర్ణాటక ఎల్లలు దాటి, ఆంధ్రదేశం లోను వ్యాపించింది. ప్రతిరోజు లక్షా తొంభై ఆరువేల మంది జంగములకు, మృష్టాన్నములతో అర్చించి, అనంతరం తాను భుజించేవాడని చెపుతారు. బసవడు తన ఉపదేశాలు ప్రజలకు అందు బాటులో ఉండే రీతిగా వచనాలు రాశారు. వీటిలో సూక్ష్మమైన తత్వం సులువుగా బోధపడేది. సాహిత్య పరంగా కూడా బసవేశ్వరుని వచనాలకు చక్కని గౌరవం లభించింది. ఆయన మొత్తం 64 లక్షల వచనాలు కూర్చినట్లు ప్రతీతి. కానీ, ఈనాడు కొన్ని వేలు మాత్రమే మనకు లభ్య మవుతున్నాయి.

బసవేశ్వరుడు స్థాపించిన ‘అనుభవ మండపం’ ఇప్పటి పార్లమెంటు తరహాలో వుండేది. అక్కడ అన్ని రకాల కులాలు, జాతులు తమ సమస్యలు వినిపించేవారు. ఆయన తన చేతుల మీదుగా ఒక వర్ణాంతర వివాహం జరిపించగా, అది ఆనాటి సంప్రదాయ వాదులకు నచ్చక, తీవ్ర వ్యతిరేకతకు దారి తీసింది. నూతన దంపతులు హత్యకు గురైనారు. ఈ సంఘటన బసవుని హృదయాన్ని కలచివేసింది. తన అమాత్య పదవిని వదలి, బసవేశ్వరుడు కూడలి సంగమేశ్వరుని సన్నిధికి చేరి, కొంతకాలానికి ఆయనలో లీనమైపోయారు.

బసవేశ్వరుడు బోధించిన సంప్రదాయమే అనంతర కాలంలో “లింగాయత ధర్మం”గా స్థిరపడింది. పాల్కురికి సోమనాథుడు తెలుగులో “బసవపురాణం” రాశారు. హైందవ మతాన్ని సంస్కరించిన ముఖ్యులతో ఆయన ప్రముఖులు. సర్వేశ్వరుడు, శివుడిని మించిన వాడులేడన్న విశ్వాసంతో, శివతత్వ ప్రచారానికి పూనుకున్నారు. అలా లింగాయత మతానికి బీజాలు వేశారు. శివుడంటే ఒక కనిపించని శక్తి అని విగ్రహా రాధనను వ్యతిరేకించారు.

**“బసవని ఉపదేశాలు”:**

మనుషులందరూ ఒక్కటే. కులాలు, ఉపకులాలు లేవు. ఆహారం, ఇల్లు, బట్ట, జ్ఞానం, వైద్యం ఇవి మానవుని కనీస హక్కులు. శివుడే సత్యం, నిత్యం. శివునికి రూపం లేదు. శివుని పేరిట పురాణాలు అసత్యం. విగ్రహారాధన కూడదు. దేహమే దేవాలయం. వాస్తు, జ్యోతిష్యం అసత్యాలు. స్త్రీ పురుష భేదం లేదు. శ్రమను మించిన సౌందర్యం లేదు. భక్తి కన్నా సత్ప్రవర్తనే ముఖ్యం. దేవుడికి ప్రజలకు మధ్య పూజారులు అవసరం లేదు.

వేదాలు, పురాణాల తిరస్కరణ, యజ్ఞ యాగాలు, పూజలు, మూఢనమ్మకాలు. స్వర్గ నరకాలు అబద్ధం. దొంగలింపకు, హత్యలు చేయకు...అబద్ధాలాడకు, కోపగింపకు, ఆత్మస్తుతి పరనిందల విడువు.

అన్నమయ్య, వేమన, వీరబ్రహ్మేంద్ర స్వామి భావాల్లో విప్లవాత్మక మార్పులు రావడానికి పరోక్షంగా బసవేశ్వరుడే కారణం అంటారు.

కాయమే (శరీరం) కైలాసమని చాటి, శ్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకు వచ్చారు. బసవేశ్వరుని దివ్య జీవిత గాథను పాల్కురికి సోమనాథుడు రచించిన ‘బసవ పురాణం’ తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమయింది. బసవన్న సిద్ధాంతాలను తప్పుగా ప్రచారం చేసి కొంతమంది వీరశైవ మతాధిపతులు లింగాయతులను మళ్లీ గుడిగుండారాల వైపు, మూఢ నమ్మకాల వైపు నడిపించారు. ఎం.ఎం.కలబర్గి బసవన్న మీద ఎంతో పరిశోధన గావించి, ఆయన సిద్ధాంతాలను మళ్లీ ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆయన రచించిన ఐదు సంపుటాల “మార్గ” అనే కావ్యం సంచలనం సృష్టించింది. హిందూ సంప్రదాయ వాదుల నుంచి విమర్శలు ఎదుర్కొంది. ఆ తర్వాత లింగాయత ధర్మాన్ని, ప్రత్యేక మతంగా గుర్తించాలని పోరాటం పెరిగింది. కర్ణాటకలో ప్రస్తుతం ఇది సాకారం అయింది.

బసవన్న కార్ల్ మార్క్స్ కన్నా ముందే సమానత్వం, సోషలిజం కోసం పోరాటం చేసారు. రాజ్యాంగ రచనా సమయంలో, అప్పటి కర్ణాటక ముఖ్యమంత్రి నిజలింగప్ప, బసవన్న గురించి, అంబేద్కర్ కు చెప్పినప్పుడు.. అంబేద్కర్ ఆశ్చర్య పోయారట. ఇంత గొప్ప ఆలోచనలు వున్న వ్యక్తి కర్ణాటకకే, ఎందుకు పరిమితం అయిపోయారా అని. ఆయన వచనాలను ప్రపంచానికి పరిచయం చేయకుండా కన్నడిగులు ఈ దేశానికి అన్యాయం చేసారని బాధ పడ్డారట.



–ఆర్కె సంగనభట్ల
9440595494

బిజ్జలుడు బసవనను సకల నియోగాధ్యక్షునిగా చేసినట్లు సోమనాధుడు పేర్కొన్నాడు. రాజకీయముగా ఈ ఉద్యోగము బసవనకు వీరశైవ మత వ్యాప్తికి చాలా తోడ్పడింది.

బసవన క్రీ.శ.1168లో హత్య గావించబడె నని కొందరు చరిత్రకారులు రాశారు. అయితే ఆయన క్రీ.శ.1196 వరకు జీవించెనని, పలు శాసనములు ఆధారములుగా కలవు. క్రీ.శ.1168లో బిజ్జలుడు వేయించిన శికారిపురి శాసనమున, ఆయన తన కుమారుడైన రాయ మురారి సోనిదేవుని గద్దెనెక్కించి తాను రాజపదవిని త్యజించినట్లు, తాను రచించిన రాజ్యతంత్రము నందు కలదు.

పలువురు ఆంధ్ర కవులు బసవనను ప్రశంసించారు. పోతన “వీరభద్ర విజయమున” బసవుని స్తుతించుటయేగాక, ఆయన వచనములను కూడా అనుసరించినట్లు సాహితీ పరిశోధకుల అభిప్రాయం. “కలియుగంబున కల్యాణ కటక నగరి నాదు భక్తుండు బసవర నాధుడొకండు”. అని శ్రీనాథుడు బసవుని ప్రశంసించారు.

# జల సంక్షోభం దిశగా భారత్

2050 నాటికి భారత్ తీవ్ర జల సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ది వరల్డ్ వాటర్ డెవలప్‌మెంట్ రిపోర్టు 2023 వెల్లడించింది. అయితే ప్రభుత్వం మాత్రం అదేమంత భయంకరమైన సంకేతం కాదని ఉదాసీనంగా చెబుతోంది. అంతేకాదు గత మార్చి నెలలో పార్లమెంట్‌లో పాత లెక్కలనే వల్లెవేసింది. సెంట్రల్ వాటర్ కమిషన్ డేటా ప్రకారం 2021లో దేశంలో తలసరి నీటి లభ్యత 1486 ఘనపు మీటర్లు ఉండగా, 2031 నాటికి 1367 ఘనపు మీటర్లకు తగ్గుతుందని అంచనా వేసింది. 1951 జనాభా లెక్కల ప్రకారం తలసరి నీటి లభ్యత 5000 ఘనపు మీటర్లు ఉందని వెల్లడించింది. అయితే నీటి లభ్యత తగ్గిపోడానికి జనాభా పెరుగుదల, భౌగోళిక, జల వాతావరణ మార్పులు కూడా కారణంగా చెబుతోంది. జనాభా పెరుగుదల ముఖ్యమైన పాత్ర వహించడమే కాకుండా, తలసరి నీటి లభ్యత బాగా పడిపోవడానికి నీటివనరులను విపరీతంగా వినియోగించడం, నీటిని నిల్వచేసుకునే సామర్థ్యం లోపించడం తీవ్ర సంక్షోభానికి దారి తీస్తున్నాయి.

ప్రపంచ జనాభాలో 18 శాతం జనాభా భారత్‌లోనే ఉంది. అయితే భూమిపై నీటి వనరులు నాలుగు శాతం మాత్రమే ఉన్నాయి. 2022 లో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (సిసిడబ్లుబి) భూగర్భ జల వనరుల ఆవర్తన అంచనా ప్రకారం 15 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలలో విస్తరించిన తిరిగి నీటితో నింపబడే సామర్థ్యం ఉన్న 7089 మదింపు యూనిట్లలోని 1006 యూనిట్లలో మితిమీరిన వినియోగం జరుగుతోందని అంచనా వేసింది. అంటే ఏటా భూగర్భ జలవనరులు తిరిగి పరిపుష్టి చెందడం కన్నా విచ్చల విడిగా తోడివేయడమే చాలా ఎక్కువగా జరుగుతోంది. 260 యూనిట్లు మితిమీరిన తోడి వేయడంగా వర్గీకరించారు అంటే భూగర్భ జలవనరులు తిరిగి నిండడం కన్నా 90 నుంచి 100 శాతం పూర్తిగా తోడివేయడమే అవుతోంది. అయితే 2020 సంవత్సరం నుంచి కొంత అభివృద్ధి కనిపిస్తున్నా నిపుణులు మాత్రం క్షేత్రస్థాయి వాస్తవాలకు ఈ లెక్కలు విరుద్ధంగా ఉన్నాయని, నీటి వనరుల అంచనాకు సరైన పద్ధతిని అవలంబించడం లేదని తప్పుబడుతున్నారు.

నీటి ఎద్దడిని తెచ్చిపెట్టే వరి, చెరకు వంటి పంటలను సాగు చేయడాన్ని విడిచిపెట్టి నీటిని పొదుపుగా ఉపయోగించే పంటలను సాగు చేసే పద్ధతిని అనుసరించడం మేలని సూచిస్తున్నారు. ఉదాహరణకు ఎకరం వరి సాగుకు 55 లక్షల లీటర్ల నీరు అవసరమవుతుందని అంచనా. దీన్ని బట్టి నీటి ఎద్దడి కొన్ని పంటల సాగు వల్ల ఎలా ఏర్పడుతోందో తెలుసుకోవచ్చు. మన దేశంలో వరి సాగు కోసం భూగర్భ జలాలను అతిగా వినియోగించడం పరిపాటి అయింది. తక్కువ నీటిని వాడుకుని త్వరగా చేతికి అందొచ్చే పంటలను సాగు చేస్తే చాలా వరకు నీటిని ఆదా చేయవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తక్కువ నీరు అవసరమయ్యే వరి వంగడాలను అందుబాటులోకి తేవడంలో తెలంగాణ ముందుంది. దేశ వ్యాప్తంగా గత మూడేళ్లలో 17 రకాల వరి వంగడాలను శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. దేశ వ్యాప్తంగా వరితో పాటు ఇతర పంటలకు సంబంధించి తక్కువ నీరు అవసరమయ్యే, కరవును తట్టుకునే 69 రకాల వంగడాలను రూపొందించినట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించింది. అయితే నీటి ఎద్దడిని తెచ్చిపెట్టే పంటల సాగును ఇప్పటికిప్పుడే తిరస్కరించడం సాధ్యం కాదు. సెంట్రల్ వాటర్ కమిషన్ డేటా ప్రకారం భూగర్భ జలాల్లో 89 శాతం నీటిని పొలాల సాగు కోసం తోడివేస్తున్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, ధరల నిర్ణయంలో రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్లో మార్పు అవసరమని నిపుణులు చెబుతున్నారు. జల సంక్షోభాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం తగిన



చర్యలు తీసుకోవలసిన అగత్యం ఉన్నప్పటికీ ఇంతవరకు అలాంటి చొరవేమీ కనిపించడం లేదు. కనీస నీటి వినియోగంతో గరిష్ఠ స్థాయిలో పంటలను పండించడానికి అవలంబించే “పెర్ డ్రాప్ మోర్ క్రాప్” లేదా మైక్రో ఇరిగేషన్ విధానం, క్రిషి సంచాయీ యోజన విధానం వంటివి చాలా ఎక్కువగా ప్రోత్సహిస్తేనే కానీ సాగు నీటి వినియోగంలో పొదుపు కుదరదు. ఈ విధానాలు ఎంత వేగంగా అమలులోకి వస్తే అంత వేగంగా రానున్న దశాబ్దాల్లో తీవ్ర జల సంక్షోభ సమస్యలు పరిష్కారమవుతాయి.

దేశంలో నాలుగు మాసాల వ్యవధిలో 80 శాతం వర్షపాతం ద్వారా నీరు సమకూరుతుంది. అయితే వాతావరణ మార్పుల కారణంగా రుతు పవనాల సమయంలో చాలా తక్కువ వ్యవధిలోనే ఎడతెరిపి లేని వర్షపాతం సంభవించి వరదలు ముంచెత్తుకు రావడం లేదా దుర్భిక్షం నెలకొనడం వంటి జంట సమస్యలు ఎదురవుతున్నాయి. దేశంలో ఎంత వర్షం కురిసినా ఆ వర్షం నీటిని నిల్వ చేసుకునే తగిన సదుపాయాలు మాత్రం సమకూరకపోవడం మరో సమస్య.

ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించక తప్ప దు. సిడబ్లుసి డేటా ప్రకారం పూర్తయిన ప్రాజెక్టుల ద్వారా స్థూల, ప్రత్యక్ష నిల్వ సామర్థ్యం 325 బిలియన్ క్యూబిక్ మీటర్ల (బిసిఎం) నుంచి 257 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు ఉంటోంది. అంటే 32,500 కోట్ల ఘనపు మీటర్ల నుంచి 25,700 ఘనపు మీటర్ల వరకు నిల్వ సామర్థ్యం ఉంటోందని తెలుస్తోంది. సగటు వార్షిక వర్షపాతం 3880బిలియన్ క్యూబిక్ మీటర్లుగా పరిగణిస్తే దాదాపు 2000 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు వర్షపాతం నీరు నిల్వ కాకుండా వృథాగా పోతోందని చెప్పవచ్చు.

వార్షిక వర్షపాతంలో దాదాపు 50 శాతం ఆవిరైపోవడం లేదా తరిగిపోవడం వంటివి జరుగుతున్నప్పటికీ నీటి నిల్వ సామర్థ్యాన్ని బాగా విస్తరించే అవకాశం ఉంది. ఏదిఏమైనా సిడబ్లుసి అధ్యయనం ప్రకారం వార్షిక నీటి నిల్వ అవసరం 3000 బిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు ఉండవచ్చని తేలింది. ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్ నీటి సంక్షోభాన్ని ఎదుర్కోవడం, నేడు ఉపయోగపడే నీటిని దేశం ఏ విధంగా పరిరక్షించి, అభివృద్ధి చేస్తుందో దానిపై ఆధారపడి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కంటివెలుగు అద్భుత కార్యక్రమం

### లబ్దిదారులకు కంటి అద్దాల పంపిణీ

### శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ,ఏప్రిల్21(ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం అద్భుతమైన కార్యక్రమమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఈ పథకం పేద ప్రజలకు గొప్ప వరమని తెలిపారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో కంటి వెలుగు పథకంలో భాగంగా తనకు మంజూరైన అద్దాలను ఆరోగ్య లబ్దిదారులకు గుత్తా సుఖేందర్ రెడ్డి అందజేశారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక



పథకాలను అమలు చేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను సీఎం కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తున్నదని వెల్లడించారు. రైతులకు రైతు బంధు, రైతు బీమా అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆరేనని చెప్పారు. రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన అద్దాలను కూడా ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. కంటి వెలుగు పథకాన్ని ఢిల్లీ సీఎం కేజీవ్రాల్ కొనియాడరని ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి గుర్తుచేశారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న సిబ్బందిని ఆయన అభినందించారు.

# బూత్‌స్థాయి కార్యకర్తలే పార్టీకి బలం

### వారి ద్వారానే అధికారంలోకి రాగలం

### కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

**మంచిర్యాల,ఏప్రిల్21(ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనను తరిమికొట్టాలని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి పురుషోత్తం రూపాల బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలంటే కేవలం బూత్ స్థాయిలో పని చేసే కార్యకర్తలతోనే సాధ్యమన్నారు. అసెంబ్లీలో ఉన్న బూత్ కమిటీని త్వరగా పూర్తి చేయాలని పార్టీ నాయకులను ఆదేశించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనను స్ఫూర్తిగా తీసుకొని బీజేపీ కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు. పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల మంచిర్యాల పట్టణంలోని హమాలీ వాడలో పర్యటిం చారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడంపై బీజేపీ కార్యకర్తలకు దిశా నిర్దేశర చేశారు. మరోవైపు.. మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల అసెంబ్లీ శక్తి కేంద్ర ఇన్ ఛార్జీల సమావేశంలోనూ పురుషోత్తం రూపాల పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### ధాన్యం కొనుగోళ్లు వేగవంతం: మంత్రి

**సూర్యాపేట,ఏప్రిల్21(ప్రజా మంటలు):** రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని , యాసంగిలో పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు వేగవంతమయ్యాయని వివరించారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ యస్ మండలం కంద గట్ల, గట్టికల్లు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు



వేగవంతమయ్యాయని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్(అఓ ఐఅఖీ) ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా7,031 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకుగాను 1131 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు వెల్లడించారు. అత్యధికంగా నల్లగొండ, నిజామాబాద్ జిల్లాలో నుంచి సేకరించినట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమయ్యే గన్నీ బ్యాగులు, మాయిశ్చర్ మిషన్లు, వేయింగ్ మిషన్లతో పాటు హమాలీలను సమకూర్చేందుకు అధికార యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, ఎంపీపీ మర్ల స్వర్ణలతా చంద్రారెడ్డి పాల్గొన్నారు.

### జెడ్డా ప్రయాణికుడి

# సాక్స్‌లో బంగారం

### తనిఖీలో బయటపడ్డ బిస్కట్లు

**హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు):** కస్టమ్ డ్యూటీ ఎగవేస్తూ విదేశాల నుంచి బంగారాన్ని కొందరు తీసుకొస్తున్నారు. షూ సాక్స్‌లో బంగారం బిస్కెట్ పెట్టుకుని వచ్చిన ఓ వ్యక్తిని హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. శుక్రవారం జరిగిన ఘటన ఆశ్చర్యానికి గురి చేస్తుంది. జెడ్డా నుంచి హైదరాబాద్ కు వచ్చిన ఓ వ్యక్తి బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తున్నట్లు అనుమానించారు. ఈ క్రమంలోనే అతన్ని చెక్ చేశారు. సాక్స్‌అరికాలు మధ్యలో 250 గ్రాముల బంగారం బిస్కెట్ ఉన్నట్లు గుర్తిం చారు. దీని విలువ 15 లక్షల రూపాయలు. దీనికి ఎలాంటి కస్టమ్స్ డ్యూటీ కట్టలేదు. అనధికారికంగా తీసుకొస్తున్నట్లు గుర్తించి.. అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు అధికారులు. అరికాలు మధ్యలో చిన్న గ్యాప్ ఉంటుంది. ఆ గ్యాప్ లోనే ఈ బిస్కెట్ ను తెలివిగా సర్దేశాడు ఆ వ్యక్తి. జెడ్డా విమానాశ్రయంలో ఈ బంగారం బిస్కెట్ కొనుగోలు చేసినట్లు చెబుతున్నాడు. దీనిపై విచారణ చేస్తున్నారు అధికారులు.

# నకిలీ విత్తనాలతో జాగ్రత్త

### గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

**నిజామాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు):** విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధి కారులు సూచిం చారు. రూ.5 లక్షల రైతు బీమా పథకంపై గ్రామాల్లో రైతులకు ఏఈఓలతో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు, గ్రోమోర్ కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే 26వేల క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచింది.

# పాతబస్తీలో రంజాన్ సందడి

### జోరుగా షాపింగ్ చేసిన ప్రజలు

### రాత్రిపూట వెలుగులో షాపింగ్ మజా

**హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు):** ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినం సందర్భంగా హైదరాబాద్ మార్కెట్లు కళకళలాడాయి. గత రెండేళ్లుగా కరోనాతో పండగకు పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు. హైదరాబాద్ మార్కెట్లు కళకలలాడాయి. గురువారం అర్ధరాత్రి వకూ దీపాల వెలుగులో పాతబస్తీ పులకించింది. పండుగ షాపింగ్ చేసుకోవడానికి ముస్లింలు ప్రాధాన్యం ఇస్తారు. లభించింది. అర్ధరాత్రి దాటాక నగరంలో మార్కెట్లు జనంరద్దీతో కిటకిటలాడాయి. పండుగకు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండడంతో చార్మినార్ పరిసరాలలో బట్టలు, చెప్పులు ఇతర వస్తువులు చౌకగా లభిస్తుండడంతో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో పాతబస్తీలోని మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రంజాన్ కొనుగోళ్లు చివరి దశకు చేరుకోవడంతో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. వ్యాపారులు కొనుగోలుదారులను ఆకర్శించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. రంజాన్ పండుగ సందడితో ముస్లిం సోదరుల కొనుగోళ్ళతో చార్మినార్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. పాతబస్తీలోని ప్రతి బస్తీ, ప్రతి వాడలో ఇదే పరిస్థితి. అఫ్జల్‌గంజ్ నుంచి బార్కస్ వరకు ప్రధాన రహదారులలో ఉండే దుకాణాలే కాకుండా గల్లీల్లో ఉండే చిన్నచిన్న దుకాణాలు కూడా రద్దీగానే మారుతున్నాయి. రాత్రి 10 గంటల నుంచి ఇంకా ఎక్కువగా కొనుగోళ్ళు పెరుగుతుండడం, తెల్లవారు జామున 4గంటల సమయంలో కూడా దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉండడం విశేషం. సహజంగా పాతబస్తీలో ప్రజల అలవాట్లు, సంస్కృతి విభిన్నంగా ఉంటుంది. పెళ్ళిళ్లు, శుభకార్యాలు, షాపింగ్‌లు ఏవైనాసరే ఇక్కడ రాత్రిపూటే మొదలవుతాయి. ఇది తరతరాలుగా వస్తున్న పాతబస్తీ సంస్కృతి. పురుషులు పగటిపూట ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకొని సాయంత్రం ఇంటికి చేరుకుంటాయి. మహిళలు పగలు ఇంటి పనులు చూసుకొని సాయంత్రం ఇఫ్తార్ ముగించుకుని తీరిగ్గా షాపింగ్‌కు బయలుదేరి తెల్లవారుజాము వరకు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుంటారు. రాత్రిపూట షాపింగ్ మధురానుభూతులను మిగులుస్తుందని చెబుతారు. పండుగకు ధరించే వస్త్రాలతోపాటు, పాదరక్షలు, అత్తర్లు, పండుగ రోజు తయారు చేసే సేమియా, డ్రైఫ్రూట్స్, పండుగ పూట ఇంటికి వచ్చే అతిథుల మనసును గెల్చుకునేందుకు అందమైన గృహాలంకరణ వస్తువుల కొనుగోళ్ళు జోరుగా సాగుతున్నాయి. పాతబస్తీనుంచే కాకుండా నగరం



నలుమూలల నుంచి కొనుగోలుదారులు తరలివస్తుండడంతో చార్మినార్ పరిసర ప్రాంతాలన్నీ ఇసుక వేస్తే రాలనంత జనంతో కిక్కిరిసిపోతున్నాయి. మధ్యాహ్నం 11 గంటల నుంచి తెల్లవారుజాము వరకు దుకాణాలన్నీ తెరిచే వుంటున్నాయి. చార్మినార్, లాడ్‌బజార్, మదీన, గుల్జార్ హౌజ్‌లలోని వందలాది షోరూమ్‌లలో అన్నిరకాల వస్తువులు లభ్యమవుతున్నాయి.

దీంతో అన్నిరకాల దుకాణాలు కొనుగోలుదారు లతో కిక్కిరిసి కనిపిస్తు న్నాయి. చార్మినార్ పరిసరాలలో అడుగడుగునా తాత్కాలిక దుకాణాలు వెలిశాయి. మామూలు రోజుల్లో ఇతర వ్యాపారాలు చేసుకునేవారు కూడా రంజాన్ మాసంలో రోడ్డు పక్కన రెండు టేబుళ్ళ వేసుకొని ఏదో ఒక వస్తువును అమ్ముతున్నారు.

# అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతా సభ

### దళిత,గిరిజన సంఘాల ఆధ్వర్యంలో 13న నిర్వహణ

**హైదరాబాద్,ఏప్రిల్21(ప్రజా మంటలు):** రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ మే 13 న దళిత, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అభినందన సభను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకున్న సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో దళిత ,గిరిజన సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను అమలుచేసి చూపించడంతో పాటు ఆయన కలలను సీఎం కేసీఆర్ సాకారం చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు తెలంగాణ ప్రభుత్వం ఆత్మగౌరవం దక్కించిందన్నారు. ఆర్టికల్-3 ఆధారంగా తెలంగాణ ఏర్పడిందని, అందుకు కృతజ్ఞతగా సీఎం కేసీఆర్ దేశంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని



ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. ఈ విగ్రహం దేశానికే దిక్సూచిగా నిలుస్తున్నదని వెల్లడించారు. మే 13 న సభాస్థలం వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్ కు బాసటగా నిలువాలని కోరారు. ఎక్కడా లేని విధంగా రాజకీయాలకు అతీతంగా దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. దళిత వర్గాల్లో ఆర్థికవికాసానికి 'దళిత బంధు'పథకాన్ని ప్రవేశ పెట్టి 10 లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల కోసం గురుకులాలు, ఎస్సీ సబ్ ఎలాన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విదేశాల్లో చదివేందుకు 20 లక్షల సాయం అందించి ప్రోత్సహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గాల పేరుతో నిధులు కేటాయించినప్పటికీ ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూర్చ లేకపోయాయని విమర్శించారు. ఈ సమావేశంలో రాజీవ్ సాగర్ సహా పలువురు దళిత గిరిజన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సజావుగా ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లు

### కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో భరోసా

**సిద్దిపేట,ఏప్రిల్21(ప్రజా మంటలు):** జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్ర త్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించడానికే మొగ్గుచూపారు. జిల్లాలో రైతులు పండించిన పంట దళారుల భారీన పడి నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు పండించిన పంటను నేరుగా కొనుగోలు కేం ద్రాలకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యానికి మంచి మద్దతు ధర ఇవ్వడంతోపాటు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



చేసి ధాన్యం కొనుగోలు చేసింది. యాసంగి కోతలు మొదలు కాగానే జిల్లావ్యాప్తంగా సహకార శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ధాన్యం కొన్నాక రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. గతేడాదితో పోల్చితే యాసంగిలో ధాన్యం దిగుబడి ఇబ్బడిముబ్బడిగా వచ్చింది. సింగూరు, ఘణపూర్ ప్రాజెక్టులు పూర్తిగా నిండడంతోపాటు చెరువులు, కుంటల కింద విస్తారంగా వరి సాగు అయ్యింది. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంది. రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోలు చేసిన తరవాత రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని చెప్పారు.

# వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం

### తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ,ఏప్రిల్21(ప్రజా మంటలు):** వైఎస్ వివేకా హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. హైకోర్టు అదేశాలపై స్టే ఇస్తే అవినాష్‌ను సీబీఐ అరెస్ట్ చేస్తుందని ఆయన తరుపు లాయర్లు వాదించారు. దీంతో అవినాష్ రెడ్డిని ఏప్రిల్ 24 సోమవారం వరకు అరెస్ట్ చేయవద్దన్న సుప్రీంకోర్టు ఆ రోజున అన్ని విషయాలు పరిశీలిస్తామని విచారణను వాయిదా వేసింది. ఈ నెల 25 వరకూ అవినాష్‌ను అరెస్ట్ చేయొద్దంటూ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను వివేకా కుమార్తె డాక్టర్ సునీత సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇచ్చింది. వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐపై ఎటువంటి ఆంక్షలూ లేకుండా స్వేచ్ఛగా దర్యాప్తు చేయనివ్వాలంటూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన



పిటిషన్‌ను పరిశీలించిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డిని ఈ నెల 25 వరకు అరెస్ట్ చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్ట్ స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే శుక్రవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం అన్ని విషయాలు పరిశీలిస్తామని కోర్ట్ వెల్లడించింది. దర్యాప్తు పూర్తయిన తర్వాత కోర్టులో విచారణ సమయంలో చేపట్టాల్సిన అంశాలను బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పరిగణలోకి తీసుకోవడం సరికాదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు కేసులోని మెరిట్స్ ప్రకారం లేవు. హత్య కేసు దర్యాప్తుపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు వ్యవహరించింది. హత్య వెనుక ఉన్న విస్తృత కుట్రకోణాన్ని బయటపెట్టాలని సుప్రీంకోర్టు సీబీఐని ఆదేశించింది.

ఈ నెల 30 లోగా దర్యాప్తు పూర్తి చేయాలని కూడా సుప్రీం ఆదేశించింది. ఈ పరిస్థితుల్లో దర్యాప్తు సంస్థ సీబీఐపై ఎలాంటి నియంత్రణ లేకుండా స్వేచ్ఛగా పనిచేసేలా చూడాలి. కానీ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు దర్యాప్తునకు అవరోధం కల్గించేలా ఉన్నాయని సిద్దార్థ లూథ్రా వాదించారు. ఈ సందర్భంగా అవినాశ్ లాయర్‌పై సుప్రీంకోర్ట్ ప్రశ్నల వర్షం కురిపించింది.





# రైతన్నల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం

### రైతుబంధు, రైతు బీమా, పంటలకు గిట్టుబాటు ధరలు

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఇంద్రకరణ్

**నిర్మల్,ఏప్రిల్21(ప్రజా మంటలు):** దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఆర్థికంగా ఆదుకోవడమే సీఎం కేసీఆర్ ధ్యేయమని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు. రైతుబంధు, రైతు బీమా, పంటలకు గిట్టుబాటు ధర, నిరంతర కరెంట్ సరఫరా, నాణ్యమైన విత్తనాలు, సకాలంలో ఎరువులను అందించడం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం కల్పిస్తోందని వివరించారు.రైతులకు కోసం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం రాజురా గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ధాన్యం కొనుగోలు జరగలేదని, కేసీఆర్ సీఎం అయ్యాకే ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రూ. 1.30 కోట్ల వ్యయంతో రాజురా గ్రామంలో నిర్మించిన 33/ఐ÷ం విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రి ప్రారంభించారు. గతంలో లో వోల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోయేవని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చాక 24 గంటల నిరంతర నాణ్యమైన కరెంట్ సరాఫరా చేయగలుగుతున్నామని తెలిపారు. మిషన్ భగీరథ పథకం శుద్ధి చేసిన నల్లా నీటిని మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మిరెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ గాలులకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరపున ఆదుకుంటాం

**కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు**



**మెట్ పల్లి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** భారీ గాలులకు జరిగిన పంట నష్టం పై జిల్లా కలెక్టర్ యాస్మిన్ ప షతో మరియు వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జరిగిన పంట నష్టానికి సంబంధించిన వివరాలను త్వరగా సేకరించాలని వారికి ప్రభుత్వం తరఫున సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మామిడి పంట మరియు నువ్వుల పంట భారీగా నష్టపోయాయని వారికి తెలియచేశారు. తదనంతరం స్థానిక వ్యవసాయ శాఖ మరియు హార్టికల్చర్ శాఖ అధికారులతో, స్థానిక ప్రజాప్రతి నిధులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే రైతుల వద్దకు వెళ్లాల్సిందిగా ఆదేశించారు.

# ఈదురు గాలులతో నేలకొరిగిన పంటలు పరిశీలించిన ఎంపీపీ, సర్పంచ్

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** మండలంలో గురువారం రాత్రి ఈదురు గాలులతో నష్టపోయిన పంటలను పరిశీలించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల





విద్యాసాగర్ రావు ఆదేశాల మేరకు పరిశీలించిన ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ నేమూరి లత, ఎంపిటిసి తిమ్మని రాములు, ఉపసర్పంచ్ కే. రామ్ రెడ్డి, అగ్రికల్చర్ అధికారి దీపిక, నరేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పవన్, నాయకులు సత్యనారాయణ, జాజాల జగన్ రావు, తదితరులు పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన పంట నష్టాలని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అగ్రికల్చర్ అధికారులను ఎంపీపీ జాజాల భీమేశ్వరి కోరారు.

# బీసీ సంక్షేమ సంఘానికి నూతన సభ్యుల నియామకం

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మనిమంజరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాజుల నాగరాజు ఆదేశాల మేరకు జగిత్యాల బిసి సంక్షేమ సంఘం



జిల్లా ఉపాధ్యక్షులుగా కానుగంటి రాజశేఖర్ ను నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బ్రహ్మ0డభేరి నరేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు గంగం జలజ లు తెలిపారు. అదేవిధంగా జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులుగా గుగ్గిళ్ల శ్రీనివాస్, బొల్లం స్వప్న లను నియమించినట్లు తెలిపారు.సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి, బిసి ల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా నియామకమైన సభ్యులను రాష్ట్ర కార్యదర్శి భార్గవ రామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూమి రమణ, నాయకులు పెండెం చిన్న గంగాధర్, నిన్నే విజయలక్ష్మి, ముసిపట్ల శైలజ లు అభినందించారు.

# ఆర్టీసీ కార్మికులకై వాటర్ ఫ్రిడ్జ్ అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** నిరంతరం ప్రజా రవాణా వ్యవస్థకై పనిచేస్తున్న జగిత్యాల ఆర్టీసీ డిపో కార్మికుల కోసం జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వాటర్ ఫ్రిడ్జ్ ను అందజేశారు. శుక్రవారం జగిత్యాల ఆర్టీసీ డిపోలో డీఎం



వెంకట నర్సప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.... ప్రజా సేవలో నిరంతరం బిజీగా ఉండే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది పడుతున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించి వాటర్ ఫ్రిడ్జ్ అందజేయడం హర్షనీయమన్నారు. ఎవరి అవసరాలనైన గుర్తిస్తూ పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది పక్షాన డి.ఎం. వెంకట నర్సప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కార్మికులు ఉన్నారు.

# పల్లె ప్రగతే దేశ పురోగతికి పునాది

● **జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత**

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** శుక్రవారం జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అధ్యక్షతన మంద మకరందు (ఐ.ఏ.యస్) అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారి సమక్షంలో జిల్లా లోని సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో మరియు సమస్త ఐకేపి ఎపియం లతో సమీక్షా సమావేశం నిర్వహించబడినది. ఈ సమీక్షా సమావేశములో సి.ఈ.ఓ. (పూర్తి అదనపు భాద్యతలు), ఎస్. రామానుజాచార్యులు, డి.ఆర్.డి.ఓ. (ఇంచార్జ్), కె. లక్ష్మినారాయణ, డి.పి.ఓ.(పూర్తి అదనపు బాధ్యతలు), పి. నరేష్, సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మరియు సమస్త ఐకేపి ఎపియం లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాకరంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమములో భాగంగా జగిత్యాల జిల్లాలోని గ్రామీణ ప్రాంత పరిధిలోని అన్ని గ్రామాలలో ఇంకుడు గుంతలు (సోక్ పిట్స్) నిర్మాణం అతి ముఖ్యమైనదిగా భావించి యుద్ధప్రాతిపదికన గ్రామస్థాయి, మండల స్థాయి లోని ప్రజాపతినిధులు మరియు అధికారుల భాగస్వామ్యంతో తేది: 31.05.2023 లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పల్లె ప్రగతి కార్యక్రమములో భాగంగా ఏర్పాటు చేసిన డంప్ యార్డ్ లను సమర్థవంతంగా వినియోగములోనికి తీసుకొని రావాలని తద్వారా గ్రామ పంచాయతి లకు అదనపు ఆదాయము చేకూర్చేలా తగు చర్యలు గైకోనాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో రానున్న వేసవి కాలమును దృష్టియందు%బ% ఉంచుకొని గ్రామాల ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్, చల్లే విధంగా మరియు వాటర్ ట్యాంకులను శుభ్రపరచుటలో ప్రత్యేక దృష్టి వహించి విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రభలకుండా ప్రజలను అవగాహన పరిచి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతి అధికారిని కోరినారు. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మార్గదర్శకత్వం తోనే స్వచ్ఛ్ సర్వేక్షన్ క్రింద ఉత్తమ ప్రతిభ కనబరచిన గ్రామ పంచాయతీలకు మరియు మండల ప్రజా పరిషత్ లకు కేంద్ర ప్రభుత్వం ఆవార్డులకు ఎంపిక చేయడం పట్ల జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్, దావ వసంత సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాకరంగా ప్రవేశ పెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమములో భాగంగా జగిత్యాల జిల్లా పరిధీ లోని అన్ని మండల గ్రామ పంచాయతీ లలో సానిటేషన్ పకడ్బందిగా జరిగేలా జిల్లా పంచాయతి అధికారి, డివిజనల్ పంచాయతి అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతి అధికారులు మరియు పంచాయతి కార్యదర్శులు సంబందిత గ్రామ పంచాయతి సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ లతో తరచుగా సమావేశములు నిర్వహించుకొని ఎలాంటి గ్యాప్ లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించడమైనది.



తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణను ఉద్దేశించి ప్రవేశపెట్టిన హరిత హారం కార్యక్రమములో భాగంగా నాటిన మొక్కలకు నీరు అందేలా నిశితంగా పర్యవేక్షించి ప్రతి చెట్లను కాపాడే పూర్తి బాధ్యతను ముఖ్యముగా జిల్లా పంచాయతి అధికారి, డివిజనల్ పంచాయతి అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతి అధికారులు మరియు పంచాయతి కార్యదర్శులు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా లోని అని గ్రామ పంచాయతీలలో డ్రైనేజిలను శుభ్రం పరచి బ్లీచింగ్ చేయాలని, గ్రామాలలో దోమల వలన విష జ్వరాలను అరికట్టడానికి ఫాగింగ్ మిషన్ ఉపయోగించాలని, నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వాడాలని, తడి చెత్త పొడి చెత్త వేరుగా ట్రాక్టర్-ట్రాలీ ద్వారా సేకరించాలని, వాటర్ ట్యాంక్ లను శుభ్రపరచి గ్రామాలలో పరిశుభ్రమైన త్రాగు నీటిని సరఫరా అగునట్లు తగు చర్యలు గైకోనాలని సమస్త మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు.

# జ్యోతి హైస్కూల్‌లో బాలల కళోత్సవ్ 2కె23 సెలబ్రేషన్స్

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ మరియు ఐఐటి అకాడమీ, జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ / ప్లే స్కూల్ వారి ఆధ్వర్యంలో జ్యోతి వార్షికోత్సవం సెలబ్రేషన్స్ బాలల కళోత్సవ్ 2కె23 పేరిట అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సరీ మొదలు పదవ తరగతి విద్యార్థులు వివిధ రకాల కళాఖండాలు ప్రదర్శించారు. జానపద నృత్యాలు, అమ్మవారి నృత్యాలు, సావిత్రి గారి జీవిత గాథ, శివతాండవం, వండర్ కిడ్స్ పర్ఫామెన్స్, కిచెన్ డాన్స్, హులహుప్ డాన్స్ ,వెస్టర్న్ డాన్స్ పర్ఫామెన్సెస్ ప్రేక్షకులను మంత్ర ముగ్దులను చేశాయి. కన్న కొడుకు ఎదుగుదలకై తండ్రి పడే కష్టాలు మరియు కొడుకుపై తల్లికి ఉండే అమృతమైన ప్రేమ గురించి చేసిన రెండు నాటికలు చూపరులచే కంటనీరు పెట్టించాయి. అలాగే మొబైల్ వాడటం వల్ల కలిగే నష్టాలను ప్రదర్శించిన నాటిక ప్రేక్షకులకు కనువిప్పు కలిగించింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు ఎన్నెన్నో అద్భుతమైన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి .ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు 2022-23 విద్యా సంవత్సరంలో సాధించిన ఘనతలు, విజయాలు మరియు చేపట్టిన అనేక కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బి. హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, జె. హరిచరణ్ రావు, మౌనిక రావు, రజిత రావు, అజిత రావు, సుమన్ రావు మరియు ఉపాధ్యాయ బృందం ,వందల సంఖ్యలో తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.







# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి

**చిగురుమామిడి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** చిగురుమామిడి ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లె, గాగిరెడ్డిపల్లె, ఓగులా పూర్ గ్రామాల్లో సింగిల్విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను చైర్మన్ రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరను పొందాలని తెలిపారు. పంటలను విక్రయించడంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి,రైతులు మరింత అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అని పేర్కొన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో పరిష్కరిస్తామని చెప్పారు. నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, సింగిల్ విండో డైరెక్టర్ అందే స్వామి, డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, సర్పంచ్ లు గుణుకుల అమూల్య మధుసూదన్ రెడ్డి, సన్నీల్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, సుద్దాల ప్రవీణ్, గుంటి మాధవి తిరుపతి, ఎంపీటీసీ మంకు స్వప్న శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ మక్బూల్ పాషా, ఉపసర్పంచ్ లు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కిషన్ రెడ్డి, అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, కూన పోచయ్య, రైతు కోఆర్డినేటర్లు చింతపూల అంజయ్య, అజేందర్ రెడ్డి, రైతులు, సహకార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వర్క్ సైట్ స్కూల్ సందర్శన

**పాల్గొన్న డీఈఓ జగన్ మోహన్ రెడ్డి**

**కోరుట్ల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం శుక్రవారం జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి కోరుట్ల మండలంలోని కల్లూరు రోడ్డులో వెంకటాపూర్ గుడి వద్ద గల వర్క్ సైట్ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని



ఒరిస్సా కార్మికుల పిల్లలకు 22 మందికి పలకలు, బలపాలు, అల్ఫాబెట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, పెన్సిల్ బాక్స్ లు, డ్రాయింగ్ బుక్స్, నోట్ బుక్స్ మరియు కలర్ స్కెచెస్, రోలర్ బోర్డ్ మొదలైనవి పంపిణీ చేశారు. అలాగే వారికి ఒక ఒరిస్సా భాష తెలిసిన ఇన్ స్ట్ర క్టర్ ద్వారా భోధన జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అలాగే బట్టీ యజమానిచే మాట్లాడి పిల్లలందరికి తగిన వసతులను కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేష్ మండల విద్యాధికారి నరేశం, సీఆర్పీలు కార్తీక్, దేవేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

# ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 29వ వార్డు లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రార్థన నిర్వహించుకునే ఈద్గా



వద్ద ఏర్పాట్లను అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించి,ఖిల్లా వద్ద 20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ఖిల్లా ప్రహరీ పనులను పరిశీలించారు. జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ డా. నరేష్, డీఈ రాజేశ్వర్, మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, హనీఫ్, మోహన్, రజాక్, ఆదిల్ పటేల్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు కార్యవర్గ సభ్యుడికి ఘన సన్మానం

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** ఇటీవల జరిగిన హైకోర్టు న్యాయవాద సంఘ ఎన్నికలలో కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన వెల్మల భారత్ కుమార్ కు జగిత్యాలలో ఘన సన్మానం జరిగింది. మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామానికి



చెందిన భరత్ కుమార్ పదవ తరగతి వరకు కట్లకుంట గ్రామములో పూర్తి చేశారు. ఎంబిఎ, ఎల్ఎల్ఎం పూర్తి చేసి ఏడు సంవత్సరాలుగా హైకోర్టులో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా న్యాయవాది భరత్ మాట్లాడుతూ... కార్యవర్గ సభ్యుడిగా నా విధులను పూర్తిగా నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లారెడ్డి, తెలంగాణ కార్టూనిస్టుల జోనల్ ఇంఛార్జి చిన్నన్న, కేవైసీఎస్ జిల్లా అధ్యక్షుడు మహేష్, మల్లేశం, రాజమల్లయ్య, హరీష్, రాజు, గణేష్, ఐలయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మార్వో రవీందర్ రెడ్డి

**ఎల్కతుర్తి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం లోని ముస్లిం సోదరులకు రంజాన్ కానుక బట్టలు పంపిణీ చేసిన ఎమ్మార్వో రవీందర్ రెడ్డి



మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో అందరూ ఉపవాస దీక్షలు ఉండి ఈరోజు నెలవంక కనిపించిన తర్వాత రేపు పండుగ జరుపుకుంటారని అందరికీ ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ బట్టలు పంపిణీ చేశారు. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ సోదర భావంతో వెలుగుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మైనార్టీ మండల సెల్ కో ఆప్షన్స్ నెంబర్ కమ్రుద్దీన్ టిడిపి ప్రెసిడెంట్ ఎండి నసూర్ సుకుర్ భాష వీఆర్ఏలు బి. రవీందర్, నరసింహులు, విష్ణుమూర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌పిఎస్‌సి ని ప్రక్షాళన చేయాలని
## హుస్నాబాద్ ఎంఆర్ఓకు వినతి పత్రం

**హుస్నాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సిట్ విచారణ నివేదికను విడుదల చేయాలని





హుస్నాబాద్ ఎంఆర్ఓ కు వినతి పత్రం సమర్పించిన ఏబీవీపీ నాయకులు. ఈ కార్యక్రమంలో ఏబిభవిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులందరినీ రోడ్డు పాలు చేసి వారి జీవితాలను అయోమయంలో పడేసిన ఘనత ఈ యొక్క టీఎస్పీఎస్సీ సిబ్బంది కి చెందుతుందని ఆందోళన వ్యక్తం చేశారు టిఎస్పిఎస్సి వ్యవస్థను ప్రక్షాళన చేయాలి సీట్ చేపట్టిన విచారణ నివేదికను బయటపెట్టాలి అలాగే పేపర్ లీకేజ్ కుంభకోణం వెనక ఉన్నటువంటి ఎంతటి వ్యక్తులనైన శిక్షించాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆదిత్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపకార్యదర్శిలు కాంసాని రాకేష్, చరణ్, నగర సోషల్ మీడియా కన్వీనర్ చేయని మణిదీప్, పరశురాం, శ్రావణ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వలన నష్టపోయిన మామిడి పంట
## పరిశీలించిన జువ్వాడి సోదరులు

**మల్లాపూర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో నిన్న రాత్రి కురిసిన ఆకాల వర్షాల వలన నష్టపోయిన మామిడి పంటను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణ రావు పరిశీలించారు. జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ....



అకాల వర్షాల వలన మామిడి కాయ 70 శాతం వరకు రైతులు నష్టపోయారని పంట మొత్తం నేలమట్టం అయిపోయిందని అన్నారు.నష్టపోయిన మామిడి రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా హార్టికల్చర్ అధికారితో మాట్లాడి జరిగిన నష్టం గురించి వారికి తెలియజేస్తూ రైతులను ఆదుకోవాలని నష్టపరిహారాన్ని పూర్తిస్థాయిలో రైతులకు అందజేయాలని నష్టపోయిన తీరును ప్రభుత్వం దృష్టికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా హార్టికల్చర్ అధికారి కి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి. మల్లాపూర్ మండల మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి, రేగుంట ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నల్ల రాజేశ్వర్ రెడ్డి, నిమ్మల జలంధర్. నేరెళ్ల రాజారెడ్డి, గడ్డం సాయి రెడ్డి, ఏఈఓ సాయి ప్రియ. హాసన్, ఎడ్ల మనోజ్, పిప్పరి రమేష్, పిప్పరి గంగాధర్, గడ్డం సాయిరెడ్డి, కోటగిరి ఆనంద్, నారాయణరెడ్డి, నూతి రాజేశం, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ
## ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**స్టేషన్ ఘన్‌పూర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అధ్యక్షులు మోకినపల్లి చక్రపాణి ఆధ్వర్యంలో స్టేషన్ ఘన్పూర్ లోని మస్జీద్ లో "ఇఫ్తార్ విందు" ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి



ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇంచార్జ్ తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ.... " ప్రేమ, సోదరభావాలకు ప్రతీకగా మొదలైన రంజాన్ పవిత్ర మాసంలో "రోజా" ఉంటూ, ప్రతిరోజు ఈ భూమిపై ఉన్న మానవులు ఆహారం లేక ఎంత బాధపడతారో అర్థం చేసుకుని, మన దగ్గర ఉన్న ఆహారాన్ని, వస్తువులను మనకోసమే కాకుండా మనతోటి వారితో పంచుకుని, ఒకరి పట్ల ఒకరికి ప్రేమ సోదరభావం కలిగి ఉండాలని తెలియజేయడం సంతోషకరమని, రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం సాధించుకుని అదే ప్రేమ, సోదరభావం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి స్టేషన్ ఘన్‌పూర్ సీనియర్ నాయకులు నల్ల రమేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జీడీ యాకుబ్, బివిఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ నీరటి దీపక్ రాజ్, జఫర్ ఘడ్ మండల అధ్యక్షులు వంగాల కుమార్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల బీభత్సం

- నేలవాలిన వరి, మొక్కజొన్న
- నేల రాలిన మామిడి, రైతులకు తీరని నష్టం
- మామిడికాయలను ఏరుతున్న రైతు
- రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ఈదురుగాలులు
- పంటలను పరిశీలించిన అధికారులు
- నేలరాలిన మామిడి పంటను పరిశీలిస్తున్న హెచ్ ఓ దేవప్రసాద్
- నేల వాలిన మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో కరుణ

**గొల్లపల్లి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలో గురువారం రాత్రి భారీగా వీచిన ఈదురుగాలులు బీభత్సంను





సృష్టించింది. ఈదురుగాలులకు మండలంలోని పలు గ్రామాల్లో చేతికి అందివచ్చిన మామిడి పంట నేలరాలి మామిడి రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చగా చేతికంది వచ్చిన మొక్కజొన్న పంట నేలవాలి రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. పలు గ్రామాల్లో భారీ ఈదురుగాలులకు చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. నిరుపేదలకు చెందిన పలు రేకుల షెడ్లు లేచిపోయి నిరాశ్రయులయ్యారు. మండలంలోని శ్రీరాములపల్లి బీబీరాజ్ పల్లె రాఘవపట్నం గంగాదేవిపల్లి శంకరరావుపేట మల్లన్న పేట, వెంగలాపూర్, నందిపల్లె, రాపల్లి, వెనుగుమట్ల, ఆత్మకూరు, గొల్లపల్లి తదితర గ్రామాల్లోని మామిడి పంట ఈదురు గాలుల తాకిడికి చేతి కంది వచ్చిన పంట పూర్తిగా నేలరాలి రైతులను కుదేలు చేసింది.లక్ష్మీపూర్ భీమ్రాజ్ పల్లె రంగధామునిపల్లి తిరుమలాపూర్ (పీడి) కొస్నపల్లి గుంజపడుగు, అగ్గిమల్ల గ్రామాలతో పాటు గొల్లపెల్లి మండల కేంద్రంలో చేతికంది వచ్చిన మొక్కజొన్న పంట నేలవాలి రైతులకు వేదనను మిగిల్చింది. గత మూడు సంవత్సరాల నుంచి వరుసగా ప్రకృతి ప్రకోపంతో మామిడి పంట దెబ్బతింటు రైతులకు తీరని ఆర్థిక నష్టాన్ని మిగిల్చడంతో మామిడి రైతులు కన్నీళ్ళపర్యం అవుతున్నారు. ఈ ఏడాదైనా మామిడి పంట అందుకుంటుందని ఆశించిన రైతుల ఆశలపై ఈదురుగాలుల రూపంలో ఆశలు ఆడి ఆశలయ్యాయి. కాగ మండలంలోని రాపల్లి గ్రామంలో దెబ్బతిన్న మామిడి పంటను హెచ్ఓ దేవప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా 915 ఎకరాల





విస్తీర్ణంలో మండలంలోని పలు గ్రామాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. అంటే పంట నష్టం వివరాలతో నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తానని పేర్కొన్నారు అలాగే లక్ష్మీపూర్ గ్రామంలో నేలవాలిన మొక్కజొన్న పంటను ఏవో బొట్ల కరుణ పరిశీలించి ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేశారు. ఎన్నో ప్రయాసలకు ఓర్చి సాగుచేసిన మామిడిపండు వరుసగా మూడు సంవత్సరాలుగా ప్రకృతి కన్నెర్ర చేస్తుండడంతో మామిడి రైతుకు తీరని నష్టాన్ని మిగిల్చింది. అసలే దిగుబడులు లేక కూనరిల్లుతున్న మామిడి రైతులకు పులి మీద పుట్రాల ఈదురు గాలుల రూపంలో కోలుకోలేని దెబ్బతీసిందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈదురుగాలులతో తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బాధిత మామిడి రైతులు కోరుతున్నారు.

# జిల్లా అభివృద్ధికి అధికారులు నిబద్ధతతో పని చేయాలి

- నియోజకవర్గాల వారిగా ప్రగతి నివేదికలు సిద్ధం చేయాలి
- కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా అభివృద్ధికి అధికారులు నిబద్ధత, సమన్వయంతో కలిసి పని చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామాల అభివృద్ధి చేపట్టిన పనులను పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గల వారీగా, సాధించిన ప్రగతిలి అంతర్గత రోడ్లు, పాఠశాలలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, వైకుంఠధామాలు, నర్సరీలు పల్లె ప్రకృతి వనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు వేదికలు, త్రాగునీరు, సాగునీరు, విద్యుత్, దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం దళిత బంధు, రైతుబంధు, రైతు బీమా, రెండు పడకల గదుల నిర్మాణం, ఇరిగేషన్ ప్రాజెక్టుల వివరాలు, జనగామలో ఏర్పాటు చేయబోయే వైద్య కళాశాల పనులు, ఇటీవల వైద్య రంగంలో సాధించిన ప్రగతి వివరాలు, రేడియాలజీ ల్యాబ్ ప్రారంభోత్సవం, నియోజకవర్గ స్థాయిలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనుల వివరాలను వెంటనే సేకరించి నివేదిక తయారు చేసి, ఛాయా చిత్రాలతో సహా ముఖ్య ప్రణాళిక అధికారికి ఈనెల 28 లోగా అందచేయాలని ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులను వేగం చేసి లేబర్ శాతం పెంచాలని అన్నారు. కులవృత్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గొర్రెల పంపిణీకి సిద్ధం కావాలని అందుకు ప్రభుత్వ సూచనలు మేరకు (12) మండలాలకు ప్రత్యేక అధికారులు నియమించి గొర్రెల కొనుగోలు సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలనీ ఈ పథకం అమలుకు ప్రాధాన్యత క్రమంలో మండలాల వారీగా గ్రామాల వారీగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ జిల్లా అధికారులు కలసి



లాటరీ ద్వారా గ్రామాల ఎంపిక ప్రక్రియ చేపట్టారు, ఈ పంపిణీ కార్యక్రమంలో నియమించిన ప్రత్యేక అధికారులకు కలెక్టర్ ప్రభుత్వ సూచనలు, సలహాలపై దిశా నిర్దేశం చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలపై చేపట్టిన పనుల వివరాలు ఫోటోలతో సహా నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామిరెడ్డి, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# బహిరంగ చర్చకు సిద్ధమన్న సింగిల్ విండో చైర్మన్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని సహకార సంఘం బ్యాంక్ అవకతవకలు జరిగినట్టుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నది ఎవరు ఇప్పటికైనా 4560 మంది సభ్యుల సమక్షంలో చర్చకు సిద్ధమన్న సింగిల్విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సంఘం అభివృద్ధి తోడ్పడుతూ కష్టపడి పని చేసే వారిపై ఇలా నిందలు వేయడం ఎంతవరకు నిజమని చైర్మన్ అన్నారు. అతనికి నోటీసులు ఇవ్వడం మా పని కాదు అని మేము సంఘంలో చేరేటప్పటి వరకే సంవత్సరం ముందే అతని మీద కేసు బుక్ అయినట్టుగా సంఘ సభ్యులకు అందరికీ తెలిసిన విషయమే ఏ ఒక్క మీటింగ్ పెట్టిన 90 వేల పైచిలుకు ఖర్చు చూపించాలి తప్ప సంఘానికి అభివృద్ధి చేసినది ఏమీ లేదు. ఇప్పటివరకు సంఘంలో డ్రైవర్ అనే వ్యక్తి లేడు. డ్రైవర్ జీతం లక్ష యాభై వేలు ఇచ్చినట్టుగా లెక్కల్లో చూపించారు. 2018 లోనే ఎంక్వయిరీ ఆఫీసర్లు వచ్చి ఎంక్వయిరీ చేసి మొత్తం 2020 వరకు రెండు కోట్ల 50 లక్షలు జరిగినట్టుగా కరీంనగర్ అధికారులు తెలియపరిచారు. కరీంనగర్ రిజిస్టర్ ఆదేశాల మేరకే మేము అతనికి నోటీసులు జారీ చేయడం జరిగినది. అది కూడా నేను చేసే పనిలో ఒక సేవ మాత్రమే అని తెలియపరిచారు. తన ప్రెస్ మీట్ లో 51 లక్ష కే మా మీద కేసు మోపబడినదని చెప్పినారు. అతని ఎదుర్కొంటున్నది 1కోటి 45



లక్షల కానీ అతని సొంతం ఏడు లక్షల పైచిలుకు ఉన్నదని కోర్టు ఉత్తరాల ద్వారానే తెలియపరిచాము. ఇకనుండి అయినా సంఘం కమిటీ సభ్యులను చైర్మన్ ను వైస్ చైర్మన్ ను ఎలాంటి నిందలు మోపకుండా ఉండాలని హెచ్చరించినారు. ఇప్పటివరకు తన మీద మాకు ఎలాంటి చెడు అభిప్రాయం లేదని తెలియపరిచారు.

# నత్తనడకన సాగుతున్న గాంధీ డైట్ బిల్డింగ్ నిర్మాణం

- ఓ వైపు డేంజర్ గా సెల్లార్ లోని పాత డైట్ క్యాంటీన్
- నిధులున్నా ముందుకు సాగని కొత్త బిల్డింగ్ పనులు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో రూ 2.70 కోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మిస్తున్న డైట్ క్యాంటీన్ బిల్డింగ్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత ఏడాది అక్టోబర్ నెలలో ప్రారంభమైన పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. ప్రస్తుత ఏప్రిల్ నెలలో బిల్డింగ్ నిర్మాణం పూర్తి కావాల్సి ఉండగా, ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ మాత్రమే వేశారు. ఇంకా పూర్తి పనులు పూర్తయ్యే సరికి మరింత కాలం పడుతుందని టీఎస్ఎమ్ఎస్ఐడీసీ అధికారులు వెలుగు కు తెలిపారు. మరోవైపు ప్రస్తుతం మెయిన్ బిల్డింగ్ సెల్లార్ లో నడుస్తున్న డైట్ క్యాంటీన్ లో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని అంతా భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వెంటిలేషన్ సరిగా లేకపోగా, క్యాంటీన్ లో నిల్వ ఉండే ఎల్పీజీ సిలండర్లతో ఎప్పుడో ఒకసారి ముప్పు తప్పదని సిబ్బంది వాపోతున్నారు. సెల్లార్ లో పారిశుద్ధ సమస్యలు కూడ వెంటాడుతున్నాయి. ఇప్పటికైన సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, డైట్ కొత్త బిల్డింగ్ పనులను నాణ్యత తగ్గకుండా,




వేగవంతం చేసి, త్వరగా కొత్త డైట్ బిల్డింగ్ ను వాడుకలోకి తేవాలని కోరుతున్నారు.

## నిర్లక్ష్యం వహించిన
# వైద్యులపై చర్యలు తీసుకోవాలి

భారత్ సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మూడో కాన్పు చేసుకున్న నవ్యశ్రీ కి ఆపరేషన్ చేసి కడుపులో నే కర్చీఫ్ ఉంచి ఆపరేషన్ చేసిన వైద్యుల నిర్లక్ష్యంగా వహించిన వైద్యుల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో భారత్




సురక్ష సమితి ఆధ్వర్యంలో జిల్లా ఆదనపు కలెక్టర్ మంద మకరంద కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు కడుపులో కర్చిఫ్ ఉంచి ఆపరేషన్ చేసి నిర్లక్ష్యం వహించిన వైద్యులు, సిబ్బందిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసదుపాయాలు ఉండడంతో జిల్లా నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి ఆస్పత్రి సేవల కోసం ఎంతోమమ్మీ వస్తున్న నేపద్యంలో ఇలాంటి సంగటనల మూలంగా ప్రభుత్వ ఆస్పత్రి సేవల పట్ల ప్రజల్లో నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇకముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి సంఘటన జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ సురక్ష సమితి నాయకులు ఎ.సి.ఎస్. రాజు, అక్కినపల్లి కాజనాథం, సింగం గంగాధర్, నరేంద్రుల శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి సారంగాపూర్ మండలానికి
## డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి

భారతీయ యువ మోర్చా మండల అధ్యక్షులు దీటి వేంకటేష్

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఉమ్మడి సారంగాపూర్ మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ



సందర్బంగా దీటి వెంకటేష్ మాట్లాడుతూ.... గతంలో ఉమ్మడి సారంగాపూర్ ప్రస్తుత సారంగాపూర్ మరియు బీర్పూర్ మండలాల పరిధిలో డిగ్రీ కళాశాల లేక అనేక మంది విద్యార్థులు జగిత్యాల జిల్లా కేంద్రానికి సుమారు 30 నుండి 40 కిలోమీటర్లు ప్రయాణించి రావలసి వస్తోందని, ముఖ్యంగా ఆడ పిల్లలు ఇంత దూరం ప్రయాణం చేయలేక ఇంటర్ తర్వాత మధ్యలోనే చదువు నిలిపివేస్తున్న పరిస్థితుల్ని దృష్టిలోకి తీసుకొని సారంగాపూర్ మండలానికి డిగ్రీ కళాశాలను మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సారంగాపూర్ మండల అధ్యక్షులు దిశ కమిటీ సభ్యులు ఎండబెట్ల వరుణ్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజం, జిల్లా యువ మోర్చ ప్రధాన కార్యదర్శి చింత అనిల్, మండల సోషల్ మీడియ కో కన్వీనర్ కంచర్ల వేణు గోపాల్, బూత్ అధ్యక్షులు కంచర్ల సంతోష్, సిద్దం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
## సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి

**సైదాపూర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం గుండ్లపల్లి బొమ్మకల్ గోడిశాల రాములపల్లి ఎల్లంపల్లి గుజ్జులపల్లి రామచంద్రపూర్ ఎలబోతారం గ్రామాలలో భాగంగా వెంకెపెల్లి సైదాపూర్ కో ఆపరేటివ్ విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో వరి దాన్య కొనుగోలు కేంద్రాలను



ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి. ఈ సందర్భంగా కొత్త తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.... ఈ ప్రాంతానికి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ కాళేశ్వరం జలాలను మన ప్రాంతానికి తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంతకు మునిపెప్పుడూ లేనంత వరి ధాన్యాన్ని పండిస్తున్నామంటే కెసిఆర్ ప్రభుత్వంలో మన ఎమ్మెల్యే మనకు కాళేశ్వరం జలాలనందించడం గర్వకారణం అని అన్నారు. సర్పంచులు సునీత, జయకృష్ణ, విజయ, నారాయణ రెడ్డి ఎల్లంపల్లి గ్రామంలో వరి ధాన్య కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిలివిండో డైరెక్టర్ ప్రముఖ న్యాయవాది గుండేటి జయకృష్ణ, ఎల్లంపల్లి, గుజ్జులపల్లె సర్పంచ్ గాజర్ల సదయ్య, ఎంపీటీసీ గాదర్ల భాగ్య- ఓదెలు, రైతులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# గేమ్‌ఛేంజర్.. హై రేంజ్ మూవీ

## మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ , సంచలన దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో భారీ స్థాయిలో నిర్మాత దిల్ రాజు నిర్మిస్తోన్న చిత్రం 'గేమ్ ఛేంజర్' . ఈ సినిమాపై ఎటువంటి అంచనాలు ఉన్నాయో తెలియంది కాదు. ఎన్ని అంచనాలైనా పెట్టుకోండి.. వాటిని మించేలా సినిమా ఉంటుందని అంటున్నారు.. ఈ చిత్ర మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా. తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్' సినిమాపై మాట్లాడారు. గ్లోబల్ స్థాయిలో రామ్ చరణ్ ఇమేజ్‌ను పెంచేలానే ఈ సినిమా ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. దీంతో మెగా ఫ్యాన్స్ ఆయన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. వీడియోలో సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ నెక్ట్స్ లెవల్ మూవీ. ప్రేక్షకులు ఆ సినిమా ఎలా ఉండాలని కోరుకుంటున్నారో.. అంతకంటే బాగుంటుంది. ఎన్ని అంచనాలైనా పెట్టుకోండి.. అంతకంటే గొప్పగా ఉంటుంది. సినిమా విడుదలైన తర్వాత అంతా ఇదే చెబుతారు. శంకర్‌గారు కూడా చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు. డౌన్ టు ఎర్త్ పర్సన్. శంకర్‌గారి 'జెంటిల్‌మ్యాన్' సినిమా చూసి.. ఈ దర్శకుడితో లైఫ్‌లో ఒక్క ఫోటో దిగితే చాలు అనుకున్నాను. అలాంటి నాకు ఇప్పుడాయనతో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ బ్రహ్మాండంగా జరుగుతుంది. సినిమా చాలా గ్రాండియర్‌గా ఉంటుంది. ప్రతి షాట్ అద్భుతం అనేలా చిత్రీకరిస్తున్నారు. అది అనవసరమైన గ్రాండియర్ కాదు. అవసరమైన గ్రాండియర్.. కావాలని ఏదో ఖర్చు పెడుతున్నట్లుగా ఉండదు. ఆ షాట్‌కి అంత ఖర్చు అవసరం.. అంత మంది అవసరం. చాలా పెద్ద కథ.. స్టాం÷–రగ్ కాన్సెప్ట్‌తో వస్తున్నారు.. అని చెబుతూ.. సినిమాపై ఒక్కసారిగా భారీ అంచనాలను పెంచేశారు. అయితే ఈ మధ్య వచ్చిన 'శాకుంతలం' విషయంలో కూడా సాయిమాధవ్ బుర్రా ఇలానే చెప్పుకొచ్చారు. గుణశేఖర్ ఆలోచన, సమంత నటన అద్భుతం అనేలా ఆయన చెప్పుకొచ్చారు. కానీ ఆ సినిమా ఫలితం ఏమిటో అందరికీ తెలిసిందే. అందుకే సినిమాకు ముందు ఏ రచయిత అయినా.. ఇలానే చెబుతారు. కానీ సినిమా విడుదల తర్వాత ప్రేక్షకులు ఇచ్చే తీర్పే ÷నైల్. చూద్దాం.. శంకర్, చరణ్‌ల 'గేమ్ ఛేంజర్' బాక్సాఫీస్ వద్ద ఎటువంటి విజయాన్ని అందుకుంటుందో..? సాయిమాధవ్ బుర్రా మాటలు ఎంత వరకు నిజమవుతాయో?. అయితే 'గేమ్ ఛేంజర్' సినిమా విడుదలకు సంబంధించి ఇప్పటి వరకు మేకర్స్ ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది.

# మూఢనమ్మకాలపై కత్తికట్టిన విరూపాక్ష

## ప్రేక్షకులను కట్టిపడేసాలా విరూపాక్ష

రుద్రవనం గ్రామ ప్రజలు ఎక్కువగా మూఢనమ్మకాలను నమ్ముతారు. ఆ ఊరి పూజారి (సాయిచంద్) ఆ వూర్లో ఏమి జరిగినా ఒక పుస్తకం తీసి అందులో ఏమి రాసి వుందో చూసి అలా చేస్తూ వుంటారు. ఆ పుస్తకం ఒక శాసనం వంటిది అన్నమాట. ఆ వూరికి సూర్య (సాయి ధరమ్ తేజ్) తరువాత వాళ్ళమ్మతో వస్తాడు. అక్కడ నందిని (సంయుక్తా మీనన్) ని చూసి ప్రేమలో పడతాడు. ఇంతలో ఆ వూరిలో విచిత్ర మరణాలు సంభవిస్తూ ఉంటాయి. పూజారి పుస్తకం చూసి ఆ ఊరిని అష్ట దిగ్బంధనం చెయ్యమంటాడు. అంటే ఎనిమిది రోజుల పాటు ఆ ఊర్లోకి ఎవరూ రాకూడదు, వూర్లో వున్నవాళ్లు బయటకి వెళ్ళకూడదు. సూర్య, అతని అమ్మగారు చాలా సంవత్సరాల తరువాత వచ్చారు కాబట్టి, వాళ్ళని ఊరి నుండి వెళ్ళిపోమంటారు. కానీ నందినిని ప్రేమిస్తున్న సూర్య ఊరి దాటిపోయి మళ్ళీ వస్తాడు. ఇంతకీ ఎందుకు మళ్ళీ ఊర్లోకి వచ్చాడు, నందినికి ఏమైంది, వూర్లో మరణాలు ఎందుకు సంభవించాయి, ఇవన్నీ తెలియాలంటే సినిమా చూడాల్సిందే. దర్శకుడు కార్తీక్ దండు తన మొదటి సినిమా 'విరూపాక్ష' తో ఒక విలక్షణమైన కథని ఎంచుకున్నాడు. చాలామంది తమ మొదటి కథని ఏదైనా రొమాంటిక్ కామెడీ, లవ్‌స్టోరీ, లేదా ఇంకో జానర్ లాంటివి చూసుకుంటారు, కానీ కార్తీక్ చిన్న సూపర్ నాచురల్, చేతబడి, క్షుద్రశక్తి లాంటివి వున్న కథని ఎంచుకున్నాడు. అయితే ఇలాంటివి చెప్పడం, రాయటం చాలా సులువు, కానీ అవన్నీ వెండితెర మీద చూపించటం కష్టం. కానీ కార్తీక్ తన కథని నమ్ముకున్నాడు కాబట్టి, దాని యధాతదంగా సస్పెన్స్ తో కూడిన, కాస్త భయం అలాగే కొన్ని అతీంద్రీయ శక్తులను కలగలిపి ప్రేక్షకుడిని ఎక్కడికో తీసుకెళ్లాడు. అయితే ఇప్పుడున్న కాలంలో ఇలాంటి అతీంద్రీయ శక్తులు, చేతబడులు లాంటివి ఉన్నాయా, నమ్ముతారా అన్నది పక్కన పెడితే, దర్శకుడు ఒక కథను ఎంచుకొని ప్రేక్షకుడిని ఎలా ఎంటర్ టైన్ చేసాడు అన్నదే ముఖ్యం. కార్తీక్ దండు అందులో సఫలం అయ్యాడు. సినిమా మొదటి నుంచి చివరి వరకు ఆద్యంతమూ ప్రేక్షకుడిని కట్టిపడేసినట్టు చేసాడు. ముఖ్యంగా రెండో సగం సినిమా అయితే ఇంకా చాలా బాగా చూపించడమే కాకుండా, ఏమవుతుంది చివరికి అన్నట్టుగా ప్రేక్షకుడికి బాగా ఆసక్తి గొలిపే విధంగా నేరేట్ చేసాడు. అయితే ఈ సినిమాకి కథనం కూడా అంతే ముఖ్యం. అది ప్రముఖ దర్శకుడు సుకుమార్ అందించటం విశేషం. అలాగే ఇలాంటి సినిమాలకి సాంకేతికత చాలా అవసరం. ఆ రెండూ కూడా సంగీత దర్శకుడు అజనీష్ లోకనాథ్, ఛాయాగ్రహణం శాందత్ సైనుద్దీన్ ఇద్దరూ రెండు పిల్లర్స్‌లా నిలుచున్నారు. నేపధ్య సంగీతం ఈ సినిమా చూస్తున్న ప్రేక్షకుడి గుండెల్లో గుబులు రేపుతోంది, అంతలా ఉంటుంది. అలాగే ఈ కథని తన ఛాయాగ్రహణం ద్వారా ఇంకా బాగా చెప్పగలిగాడు. ఈ ఇద్దరూ ఈ సినిమాకి



ఆయువుపట్టులా వుంటారు. సినిమాని తెరమీద ఆసక్తిగా చూపించాలంటే దానికి దర్శకుడు ప్రతిభ అవసరం. ఎందుకంటే అతని మైండ్ లో ఎటువంటి విజువలైజేషన్ వుందో అదే తెరమీద కనపడాలి. ఇందరి సహకారంతో తన కథని ప్రేక్షకుడు కుర్చీలో రెండున్నర గంటలు కూర్చునే విధంగా చేసిన దర్శకుడు కార్తీక్ దండు ప్రతిభ ఇక్కడ కనపడుతుంది. మొదటి సినిమాతో తన టాలెంట్ ని చూపించిన దర్శకుడు అభినందనీయుడు. చివరి అరగంట కథని అద్భుతంగా తెరకెక్కించాడు. అసలు ఇంతకీ ఆ మరణాలకు కారకులు ఎవరు, ఎందుకు చేస్తున్నారు, ఎవరు చేయిస్తున్నారు అన్నవి చివరి వరకూ సస్పెన్స్ బాగా కొనసాగించాడు దర్శకుడు. గ్రాఫిక్స్ కూడా అదిరిపోయాయి.





# తదుపరి సినిమా పుష్ప-2

## జగపతిబాబు కీలక ప్రకటన

ఫ్యామిలీ హీరోగా ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్టుగా విలన్‌గా వరుసగా సినిమాలు చేస్తున్న సీనియర్ స్టార్ జగపతిబాబు. తెలుగులోనే కాకుండా బాలీవుడ్ మరియు కోలీవుడ్‌లో కూడా జగ్గూ భాయ్ వరుసగా సినిమాలు చేస్తున్నాడు. తాజాగా ఆయన నటించిన హిందీ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన కిసీ కా భాయ్ కిసీ కీ జాన్ సినిమాలో జగపతిబాబు కీలక పాత్రలో కనిపించాడు. ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా జగపతిబాబు ఒక జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ తన తదుపరి సినిమా పుష్ప2 అంటూ క్లారిటీ ఇచ్చాడు. పుష్ప 1 లో కనిపించని జగపతిబాబు పుష్ప 2 లో కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా గత కొన్నాళ్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ విషయాన్ని స్వయంగా జగపతిబాబు క్లారిటీ ఇవ్వడంతో పుకార్లకు చెక్ పెట్టినట్లు అయ్యింది. సుకుమార్ దర్శకత్వంలో నటించడంను ఎప్పుడు కూడా ఆస్వాదిస్తాను అంటూ జగపతిబాబు పేర్కొన్నాడు. ఇక అల్లు అర్జున్ ను తాను 20 ఏళ్ల క్రితం ఒక జిమ్‌లో చూశాను. ఆ సమయంలో అతడు అల్లు అరవింద్ గారి కుమారుడు అనే విషయం కూడా నాకు తెలియదు. జిమ్ లో అతడు కష్టపడుతున్న తీరు చూసి ఆశ్చర్యం వేసింది. తప్పకుండా మంచి భవిష్యత్తు ఉంది అనిపించింది. ఇప్పుడు పుష్పతో పాన్ ఇండియా స్టార్‌గా బన్నీ ఎదగడం ఆనందంగా ఉందని జగ్గూ భాయ్ కామెంట్స్ చేశాడు.

# న్యాయ వ్యవస్థపై వెబ్ సీరిస్

హెబ్బా పటేల్, కార్తీక్ రత్నం, కామ్నా జర్మలానీ, సంపత్ రాజ్ లీడ్ రోల్స్‌లో ఆనంద్ రంగా దర్శకత్వం వహించిన వెబ్ సిరీస్ 'వ్యవస్థ'. ఈ నెల 28 నుంచి జీ5లో స్ట్రీమ్ కానుంది. ఈ సిరీస్ ట్రైలర్‌ను సిద్ధు జొన్నలగడ్డ రిలీజ్ చేసి టీమ్‌కి బెస్ట్ విషెస్ చెప్పాడు. న్యాయ వ్యవస్థ నేపథ్యంలో దీన్ని రూపొందించారు. హత్య కేసులో ఇరుక్కున్న హెబ్బా పటేల్ కేసును వాదించే యంగ్ లాయర్‌గా కార్తీక్ రత్నం నత్తి ఉన్న క్యారెక్టర్ చేయగా, న్యాయ వ్యవస్థ మొత్తాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలనుకునే విలన్ పాత్రలో సంపత్ రాజ్ కనిపిస్తున్నాడు. 'తడబడేది నా మాటలే కానీ.. ఆలోచనలు కాదు నాన్న' అనే డైలాగ్ ఆకట్టుకుంది. మొత్తానికి ట్రైలర్‌తో సిరీస్‌పై ఆసక్తిని పెంచారు మేకర్స్. గోపీచంద్ 'రణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన కామ్నా జెఠ్మలానీ చాలా గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌తో తెలుగులో రీ ఎంట్రీ ఇస్తుంది.

# టాలీవుడ్ తో రిలేషన్ కావాలి..

# కానీ ఆఫర్లు అక్కర్లేదా అలియా

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ సౌత్ సినీ ఇండస్ట్రీలో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తో ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నా కూడా అలియా కు ఆశించిన ప్రతిఫలం మాత్రం దక్కలేదు. ఆలియా భట్ పాత్రకు ప్రాముఖ్యత లేకపోవడంతో పాటు స్క్రీన్ స్పేస్ చాలా తక్కువ. ఆర్‌ఆర్‌ఆర్ మేకర్స్ పై అలియా భట్ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే అలియా మాత్రం ఆర్‌ఆర్‌ఆర్ మేకర్స్ పై పెద్దగా విమర్శలు చేయలేదు. అయితే తెలుగు లో ఆ తర్వాత సినిమాకు కమిట్ అవ్వడానికి మాత్రం అలియా ఆసక్తి చూపించడం లేదు. ఆర్‌ఆర్‌ఆర్ తర్వాత అలియా రామ్ చరణ్ లేదా ఎన్టీఆర్ తో మరో సినిమా ను చేయాల్సి ఉంది. అన్ని అనుకున్నట్లుగా జరిగి ఉంటే ఎన్టీఆర్ 30 లో అలియా భట్ ను నటింపజేయాలని అనుకున్నారు. కాని ఆర్ ఆర్ ఆర్ ప్రభావమో లేదా మరేదైనా కారణమో కానీ ఎన్టీఆర్ 30 లో అలియా కాకుండా జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా ఎఫెక్ట్ తో అలియా భట్ తెలుగు సినిమా



పరిశ్రమకు దూరం అవుతుందని కొందరు అనుకున్నా కూడా ఆమె టాలీవుడ్ తో రిలేషన్ కొనసాగిస్తోంది. టాలీవుడ్ స్టార్స్ తో రెగ్యులర్ గా టచ్ లో ఉండటం మాత్రమే కాకుండా ఆ మధ్య ఎన్టీఆర్ కొడుకులకు తన బ్రాండ్ దుస్తులను పంపిన విషయం తెల్సిందే. మహేష్ బాబు కూతురు సితార కు కూడా అలియా భట్ ప్రత్యేకమైన వస్త్రాలను పంపించిన విషయం తెల్సిందే. రామ్ చరణ్ తో కూడా అలియాకు మంచి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. తెలుగు సినిమాల్లో నటించే ఆసక్తి కనబర్చని అలియా భట్ కు టాలీవుడ్ స్టార్స్ తో సన్నిహిత సంబంధాలు మాత్రం ఉన్నాయి. ప్రస్తుతం సినిమాలు చేయకున్నా భవిష్యత్తులో అయినా అలియా భట్ తెలుగు లో సినిమా లు నటిస్తుందని.. ఆమెకు టాలీవుడ్ అంటే అభిమానం ఉందని కొందరు ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# రోమ్ నగర వీధుల్లో రోమాన్స్

## ప్రియాంక, నిక్ జొనాస్‌ల చెట్టాపట్టాలు

బాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రాకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తమిళ సినిమాతో ఇండస్ట్రీతో అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ అతి తక్కువ కాలంలోనే తన అందం నటనతో స్టార్ హీరోయిన్ గా ఎదిగిపోయింది. కొన్నేళ్లపాటు బాలీవుడ్ ను ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత నిక్ జొనాస్ ని పెళ్లి చేసుకొని అమెరికాలో సెటిలైపోయింది.ప్రస్తుతం ఈ హాట్ బ్యూటీ హాలీవుడ్ పలు వెబ్ సిరీస్ లలో నటిస్తూ దూసుకెళ్తుంది. తాజాగా సిటాడెల్ వెబ్ సిరీస్ లోనూ నటించింది. ఏప్రిల్ 28వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ లో ఈ సిటాడెల్ స్ట్రీమింగ్ కాబోతుంది.ఈ సందర్భంగా ప్రమోషన్స్ లో చురుగ్గా పాల్గొంటున్న ఆమె తాజాగా లండన్ లో నిర్వహించిన సిటాడెల్ ప్రీమియర్ షో కోసం అకక్కడకు వెళ్లింది. ఇంగ్లీష్ లో రూసో బ్రదర్స్ తెరకెక్కించిన ఈ సిరీస్ లో ప్రియాంక చోప్రా రిచర్డ్ మాడెన్ జంటగా నటించారు. ప్రస్తుతం ప్రియాంక తన భర్త హాలీవుడ్ సింగర్ నిక్ జొనాస్ తో కలిసి రోమ్ వెకేషన్ కు వెళ్లింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను నిక్ ఇన్‌స్టాగ్రామ్ వేధికగా తన అభిమానులతో పంచుకున్నాడు. అయితే వీడియో చూస్తుంటేనే వీళ్లు అక్కడ ఎంతగా ఎంజాయ్ చేస్తున్నారో అర్థం అవుతుంది. ముఖ్యంగా రోమ్ నగర వీధుల్లో రొమాన్స్ చేస్తూ కనిపించారు. లిప్ లాక్ చేసుకుంటూ ఐస్ క్రీములు తింటూ తెగ సందడి చేశారు.ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ గా మారింది. ఈ వీడియో చూసిన ప్రతీ ఒక్కరూ తమదైన స్టైల్ లో కామెంట్లు చేస్తున్నారు. అదిరిపోయారు ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారుగా కుమ్మేయండి అంటూ పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.మీ జంటను చూస్తే చాలా జలెసీగా ఉంటుందని కొందరు మీ జంట ఎంతో మందికి ఆదర్శం అంటూ మరికొంత మంది తమ మనసులోని భావాలను కామెంట్ల రూపంలో వెల్లడిస్తున్నారు. అయితే ప్రియాంక చోప్రా నిక్ జోనాస్ 2018 డిసెంబర్ లో జోధ్ పూర్ లోని ఉమైద్ భవన్ ప్యాలెస్ లో వివాహం చేసుకున్నారు. 2022 జనవరిలో సరోగసీ విధానం ద్వారా ఓ బిడ్డకు జన్మనిచ్చారు. ఆ పాపకు మాల్టీ మేరీ అని పేరు పెట్టుకున్నారు. ఇటీవలే ముంబయిలో జరిగిన నీతా అంబానీ కల్చరల్ సెంటర్ ప్రారంభోత్సవానికి తొలి సారిగా బిడ్డతో కలిసి ఇండియాకు వచ్చిందీ క్యూట్ జంట.



# అందంతో మంత్ర ముగ్ధులను చేస్తున్న త్రిష..!

హీరోలు కాస్త కష్టపడితే సక్సెస్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వరసగా నాలుగైదు హిట్లు పడితే ఇక వారి కెరీర్ కి ఢోకా లేనట్లే. కానీ హీరోయిన్ల లైఫ్ మాత్రం చాలా తక్కువ అనే చెప్పొచ్చు. అబ్బాయిలతో పోలిస్తే.. అమ్మాయిల శరీరాల్లో మార్పులు ఎక్కువగా వస్తుంటాయి. అంతేకాకుండా ఒకే హీరోయిన్ ఎక్కువ కాలం నటిస్తే తొందరగా ప్రేక్షకులు కూడా అంగీకరించరు. కొత్త ముఖాలను కోరుకుంటారు. అందుకే హీరోయిన్లు తమకు ఛాన్స్ ఉన్నప్పుడే వెంటనే వెంటనే వచ్చిన సినిమాలు ఒప్పేసుకుంటూ ఉంటారు. అయితే తాను మాత్రం అందరిలా కాదని ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి రెండు దశాబ్దాలు దాటినా తన అందంతో ఆకట్టుకుంటూ మంత్ర ముగ్ధులను చేస్తోంది దక్షిణాది తార త్రిష. ఆమె పరిశ్రమలోకి ప్రవేశించి రెండు దశాబ్దాలకు పైగా అయ్యింది. ఇప్పటికీ త్రిష మహిళా ప్రధాన పాత్రలను చేస్తూనే ఉంది.దక్షిణ భారతదేశంలో భారీ అభిమానులను కూడా సొంతం చేసుకుంటూనే ఉంది. సినిమా ఇండస్ట్రీలో ఇంత లాంగ్ కెరీర్ని ఎంజాయ్ చేస్తున్న హీరోయిన్లు చాలా కొంతమంది మాత్రమే అని చెప్పొచ్చు. త్రిష ప్రస్తుతం తన కొత్త చిత్రం పొన్నియిన్ సెల్వన్ పార్ట్ 2 విడుదల కోసం ఎదురుచూస్తోంది. ఈ సినిమా మొదటి భాగం గత ఏడాది విడుదలై తమిళనాట భారీ విజయాన్ని సాధించింది. ఇటీవల %ూా%–2 బృందం ప్రమోషన్లను ప్రారంభించింది. ఆ సమయం లో త్రిష సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచింది. నిజంగా ఆమె ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలు దాటిందా అనే అనుమానం కలిగింది. ఆమె వయసు 30 దాటింది అంటే కూడా ఎవరూ నమ్మలేనంత అందంగా క్యూట్ గా కనిపించింది. కాగా ఈ చిత్ర ప్రధాన నటులు విక్రమ్ కార్తీ జయం రవి ఐశ్వర్య లక్ష్మి శోభితా ధూళిపాళ కూడా ప్రమోషన్స్లో పాల్గొంటున్నప్పటికీ అందరి దృష్టిని దోచుకుంది మాత్రం త్రిష. అందరికంటే ఎక్కువగా ఆమె అభిమానులే ఈ సినిమాలో ఆమెను చూసేందుకు చాలా ఉత్సాహంగా ఉన్నారు. మరోవైపు పొన్నియిన్ సెల్వన్లో ముఖ్యమైన పాత్ర పోషించిన ఐశ్వర్య రాయ్ ప్రమోషన్లలో పాల్గొనడం లేదు. మరి ఈ సినిమాతోనైనా త్రిష పెద్ద హిట్ కొడుతుందేమో చూడాలి. మణిరత్నం దర్శకత్వం వహించిన పొన్నియిన్ సెల్వన్ పార్ట్ 2 ఏప్రిల్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది



# అఖిల్ ఏజెంట్ సెన్సార్.. అనుకున్నట్టుగానే..!

అక్కినేని అఖిల్ సురేందర్ రెడ్డి కాంబినేషన్ లో భారీ అంచనాలతో వస్తున్న సినిమా ఏజెంట్. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో అనిల్ సుంకర ఈ మూవీ నిర్మించారు. 80 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఏజెంట్ సినిమా హాలీవుడ్ స్టాండర్డ్ యాక్షన్ సీన్స్ తో రాబోతుంది. సినిమా కోసం అఖిల్ ఎంత కష్టపడ్డాడు అన్నది ట్రైలర్ లో అర్ధమవుతుంది. ఏప్రిల్ 28న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా లేటెస్ట్ గా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. అఖిల్ ఏజెంట్ సినిమాకు సెన్సార్ టీం %ఖ/ూ% సర్టిఫికెట్ ఇచ్చారు. అఖిల్ సరసన సాక్షి వైద్య హీరోయిన్ గా నటించగా హిప్ హాప్ తమిళ మ్యూజిక్ అందించారు. సెన్సార్ టీం నుంచి సినిమాపై పాజిటివ్ టాక్ వచ్చినట్టు తెలుస్తుంది. అఖిల్ ఏజెంట్ సినిమా 2:36 గంటల రన్ టైం తో వస్తుంది. ఇప్పటికే ప్రమోషన్స్ తో మంచి బజ్ ఏర్పరచుకున్న ఈ సినిమాలో అఖిల్ యాక్షన్ సీన్స్ సర్ ప్రైజ్ చేస్తాయని అంటున్నారు. సురేందర్ రెడ్డి ఈ సినిమా కోసం ఎంతో ఫోకస్ గా పనిచేశారు. సినిమాకు పెట్టిన బడ్జెట్ అంతా ట్రైలర్ లో కనిపించింది. స్పై మూవీ గా రాబోతున్న అఖిల్ ఏజెంట్ సినిమాలో మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి కూడా ఇంపార్టెంట్ రోల్ లో నటించారు. అఖిల్ మమ్ముట్టి కాంబో సీన్స్ హైలెట్ గా ఉంటాయని తెలుస్తోంది. మొదటి సినిమా అఖిల్ నుంచి హలో మిస్టర్ మజ్ను దాకా సక్సెస్ కోసం ఎదురుచూసిన అఖిల్ ఫైనల్ గా రెండేళ్ల క్రితం వచ్చిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ తో హిట్ అందుకున్నాడు. అయితే మిగతా అక్కినేని హీరోల్లా క్లాస్ హీరోలా కాకుండా అఖిల్ మాస్ హీరోగా క్రేజ్ తెచ్చుకోవాలని చూస్తున్నాడు. ఏజెంట్ సినిమా అఖిల్ కు మాస్ ఇమేజ్ వస్తుందా.. అఖిల్ మాస్ హీరోగా ఆడియన్స్ లో తన మార్క్ చూపిస్తాడా లేదా అన్నది తెలియాల్సి ఉంది. ఏజెంట్ సినిమా రిలీజ్ అవుతున్న డేట్ కూడా సూపర్ హిట్ సెంటిమెంట్. ఆ రోజున రిలీజైన చాలా సినిమాలు ఇండస్ట్రీ రికార్డులు కొట్టాయి మరి ఏజెంట్ ఎలా ఉండబోతుంది అన్నది చూడాలి

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com